నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
గురువారం | సెప్టెంబర్ 14, 2023 | www.navatelangana.com

రెవెన్యూ డివిజన్ చేయాలని రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం రెవిన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు మాట్లాడారు. నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధించేవరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాయిరాం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గాదపాక వేలాద్రి, నాంపల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదుళ్ళ కోటేష్, డోలు దెబ్బ మండల కన్వీనర్ పన్నాల మల్లయ్య, మల్లేటి సైదులు బైరపాక నరసింహ, మారేపల్లి నరసింహ, కానుగుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూలో నూతన బీఓఎస్‌ల నియామకం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి





ఎంజీయూ రసాయన శాస్త్ర విభాగానికి బీఓఎస్‌గా డాక్టర్ దోమల రమేష్‌ను, గణిత శాస్త్ర విభాగం బీఓఎస్‌గా డాక్టర్ ఉపేందర్‌రెడ్డిని నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ స్థానాల్లో రెండు సంవత్సరాల పాటు వారు సేవలందించనున్నారు. సిలబస్ రూపకల్పన, పరిశోధనలు, మూల్యాంకన విధి విధానాల రూపకల్పన అంశాలను పర్యవేక్షించనున్నారు. తమ సహాధ్యాపకులను అధికారులుగా నియమించడం పట్ల అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

ప్రభుత్వ బెదిరింపులకు భయపడొద్దు

- అంగన్‌వాడీలకు అండగా ఉంటాం
- సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం



మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వం అధికారుల బెదిరింపులకు అంగన్‌వాడీలు భయపడొద్దని, మీకు మేము అండగా ఉంటామని, సమస్యలు పరిష్కారమైనంతవరకు పోరాటం చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం మూడో రోజు చేరుకుంది. ఈ సమ్మెకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పళ్ళ దేవేందర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు నాగమణి, కాంగ్రెస్ కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన హక్కుల సాధన కోసం శాంతియుతంగా అంగన్వాడీలు ఆందోళన చేస్తున్నారని చెప్పారు. వారిని భయభ్రాంతులకు గురిచేసి సమ్మెను విచ్ఛినం చేసేందుకు అధికార పార్టీ నాయకులు, అధికారులు, ప్రభుత్వం కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే కేంద్రాల తాళాలను పగలగొట్టి పుడ్డును ఆర్పీలకు అప్పజెప్పడం సరైనది కాదన్నారు. ఎన్ని ఒత్తిడీలు, ఇబ్బందులు పెట్టిన సమ్మెను విరమించకూడదని చెప్పారు. అంగన్వాడి ఉద్యోగులు తలుచుకుంటే ప్రభుత్వాన్ని గద్దె దింపుతారని హెచ్చరించారు ఆ సత్తా అంగన్వాడీలకు ఉందని ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళ తెరిచి వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలన్నారు. అంగన్వాడీల సమస్యలపై ఇప్పటికే ముఖ్యమంత్రికి లేఖ రాశానని తక్షణమే సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ప్రాంతీయ కార్యదర్శి ఎండీ.సయ్యద్, సీఐటీయూ నాయకులు బాబు నాయక్, రామారావు, ఏఐటీయుసీ నాయకులు లింగ నాయక్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్



దేవరకొండ

యూనియన్ నాయకులు బొందు పార్వతి, అరుణ, నిర్మల, ప్రమీల, రాధాబాయి, జూలకంటి మల్లేశ్వరి, వజ్రమ్మ విజయ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : అంగన్వాడి ఉద్యోగులపై నిర్బంధం ఆపాలని, తాళాలు పగలగొట్టడం, ఉద్యోగులను అవమానించడం, సరైన పద్ధతి కాదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. అంగన్వాడీ ఉద్యోగుల రాష్ట్ర వ్యాప్త సమ్మె బుధవారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఆవరణలో చేపట్టిన సమ్మె శిబిరంలో ఆయన మాట్లాడారు. శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్స్‌పై ఇతర ఉన్నత అధికారులు అంగన్వాడి సెంటర్లలో తాళాలు పగలగొట్టి, భయభ్రాంతులకు గురి చేయటం, బెదిరింపులకు పాలుపడుతూ, అవమానాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఏకపక్షంగా కొన్ని సమస్యలను పరిష్కరించామని సమ్మె విరమించమని అడగడంలో అభ్యంతరాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో



కొండమల్లేపల్లి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, బిజిలి లింగయ్య, ఎండి.రహీం, జూలూరు వెంకట్రాములు, అంగన్వాడి టీచర్స్,



హలియా

ఆయాలు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : అధికారుల బెదిరింపులకు అంగన్‌వాడీ ఉద్యోగుల పోరాటాలు ఆగవని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. గత మూడు రోజులుగా కొండమల్లేపల్లి పట్టణంలో అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న మూడవరోజు సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్ల వెంకటయ్య, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, బిజిలి లింగయ్య, ఎండి.రహీం, జూలూరు వెంకట రాములు, బుర్రి పరిపూర్ణ, అంగడివాని ఉద్యోగులు శోభ, జ్యోతి, రాణి, మరియమ్మ, కళ్యాణి, పార్వతి, కవిత, భారతమ్మ, అరుంధతి,శాన్వి, నిర్మల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : తమ న్యాయమైన డిమాండ్ల కోసం చట్టబద్ధంగా నోటీస్ ఇచ్చి సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ హెచ్చరించారు. బుధవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ ఆఫీసు ముందు జరుగుతున్న సమ్మె మూడవరోజు కొనసాగింది. సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 12 ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ అత్యంత దుర్మార్గమైన పద్ధతినీ అనుసరించి పోరాటంలో లేని సంఘాలతో చర్చలు జరిపిందని ఆరోపించారు. అతి ముఖ్యమైన డిమాండ్స్ పర్మినెంట్, కనిసవేతనం, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు తదితర ముఖ్యమైన డిమాండ్స్‌ను ఏవి కూడా ప్రస్తావించలేదన్నారు. ఈ మోసపూరిత విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయలక్ష్మి, రత్నమాల, ప్రకృతాంబ, సునంద, ప్రమీల, పార్వతి, సముద్రమ్మ నాగమణి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

మద్దతు తెలిపిన పిల్లి రామరాజు, గంజి మురళీధర్....

అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె శిబిరానికి హాజరై చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మెన్, 8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు, చేనేతకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ తెలిపారు. వారి వెంట ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

హలియా : అంగన్వాడీలు పెరిగిన నిత్యవసరాలు వస్తువుల ధరలతో చాలీచాలని జీతాలతో పస్తులతో జీవనం కొనసాగిస్తూ వేతనాన్ని పెంచమని ప్రభుత్వాన్ని వేడుకుంటుంటే మనండంగా మంచినీళ్ల పోయాం కానీ సచ్చినాక సమాధి



నకిరేకల్

కడతాము అనే విధంగా వేతనాల పెంచముగాని బొంద కర్చులకు 20 వేలు పెంచుతా మనడం పాలకుల నిరంకుశత్వానికి నిదర్శనమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు ఆవేదన వ్యక్తం చేశారు. మూడో రోజు అనిర్వేదిక సమ్మె కొనసాగిస్తూ సాయంత్రం పెద్ద ఎత్తున ర్యాలీ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మనమ్మ, సుగుణమ్మ, ప్రసన్నలక్ష్మి, పార్విన్, శారద, అచ్చమ్మ, రజిత, ఎల్లమ్మ, వెంకటమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : అంగన్వాడీ టీచర్లు, ఆయాల సమ్మెకు టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. అనంతరం సమ్మె ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, సామాజిక కార్యకర్త ఒంటెపాక అంబేద్కర్, నాయకులు రెడ్డిపల్లి సాగర్, రియాజ్ ఖాన్, ఎండి యూసుఫ్, దేవికా, చనగాని రాజశేఖర్, వంటిపాక ప్రసాద్, ఒంటెపాక నక్షత్, నాగరాజు, నల్లగొండ మహేష్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

సమస్యల వలయంలో తూర్పు పూలగూడెం

- మర్రిచెట్టు కొమ్మలోకి అల్లుక పోయిన కరెంట్ వైరు
- కరెంట్ షాక్‌తో గ్రామస్తులు బయాందోళన
- వర్షం నీటిలో మునిగిన రోడ్డు
- మురుగు కాలువ నీటితో దుర్వాసన



నవతెలంగాణ-పెద్దవూర

పల్లెల్లో పాలకులు పర్యటించినప్పుడల్లా గ్రామాల్లో మౌలిక వసతులతోపాటు తాగునీటి సౌకర్యం కల్పిస్తామంటూ ఉపన్యాసాలకే పరిమితం అవుతున్నారు. అంతేతప్ప ఆచరణలో ఎక్కడా కానరావడం లేదు. అందుకు నిదర్శనం మండలంలోని తూర్పు పూలగూడెం గ్రామం. ఆ గ్రామస్తులు మురుగు కాలువలు నిండి మురుగునీరంతా నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రానికి 8 కిలోమీటర్ల దూరంలో పూలగూడెం గ్రామం ఉంది. ఇక్కడ సుమారు 120 కుటుంబాలు నివాసముంటున్నారు. ఈ గ్రామం నుంచి గతంలో అలవాల వరకు రోడ్డు సౌకర్యం ఉంది. కానీ ఆరోడ్డంతా మోకాలు లోతు నీటిలో మునిగిపోయింది. దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



ప్రమాదకరంగా కరెంటు తీగలు

గ్రామంలో మర్రి చెట్టుకు కరెంటు తీగలు అల్లుక పోయాయి. ఆచెట్టు ముట్టుకుంటే కరెంటు శాఖ వస్తుంది. గతంలో గ్రామంలో నాలుగు మేకలు, రెండు గేదెలు మృతి చెందాయి. ఈ చెట్టు రోడ్డు పొలాలకు పోయేవాళ్ళు బర్లు, మేకలు, గొర్లు ఇక్కడి నుంచే వెళుతుంటాయి. పొరపాటున అక్కడ మేకలు, గొర్లు, పశువులు మేస్తే కరెంట్ శాక్‌కు గురవుతున్నాయి. దాంతో భయంభయంగా ప్రజలు వెళ్ళాలాసిన పరిస్థితి ఏర్పడింది. గ్రామ సర్పంచ్ గత నాలుగు నెల్లుగా చెక్ పవర్ రాద్దయింది. అప్పటినుండి సర్పంచ్ కన్నెత్తనా చూడడం లేదు. అంతేగాక మురుగు కాలువలు పూడిపోయి ఇండ్లముందు చేరి దుర్వాసన వస్తుందని ఆవేదన చెందుతున్నారు. కరెంట్ విషయంపై ఉన్నతాది కారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించు కోవడం లేదని ఆరోపించారు. చిన్న పాటి వర్షం వస్తే కరెంట్ ట్రిప్పు అవుతుందని చెట్లకు తీగలు అల్లుకపోయి అంతా చీకటి మాయంగా మరితుందని పూలగూడెం ప్రజలు తమ బాధను విన్నావిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతున్నారు. లేకుంటే మండల ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని గ్రామస్తులు ముక్త కంఠంతో తమ ఆవేదనను తెలిపారు. తాగునీటి ట్యాంకులు శుభ్రం చేయడం లేదని, కలుషితమైన నీళ్ల వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కరెంట్ శాక్‌తో భయందోళన చెందుతున్నాము

నార్ల శ్రీను (కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు)



మావుల్లో మర్రిచెట్టు వుంది. ఆ చెట్టుకు కరెంటు తీగలు అల్లుకపోయి గొర్లు, మేకలు, బర్లు, మృత్యు వాత వ డుతు న్నాయి. సర్పంచ్ అడ్రస్ లేదు. చెక్ పవర్ రద్దు కావడంతో అసలే పట్టించు కోవడం లేదు. పొలాలకు వెళ్లే రోడ్లు మోకాలు లోతు నీళ్ల చేరాయి. నడవాలంటే ఇబ్బందిగా వుంది.

అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదు

బుక్క విజయ్ కుమార్



పొలాలకు వెళ్లాలంటే భయపడు తున్నాము. పొలాలకు వెళ్లే రోడ్లు గుంతల మ యా ం గా వుంది. వర్షం వస్తే వెళ్లడం కష్టంగా వుంది. మర్రి చెట్టు వద్ద కరెంటు తీగ కొమ్మలోకి చొచ్చుకొని వెళ్ళింది. తీగలు చెట్లపై తగిలి మోటార్లు కాలిపోతున్నాయి. ఇండ్లలో గోదాలకు కరెంట్ షాక్ వస్తుంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగు తుందో నని భయపడు తున్నాము. అధికారులకు ఎన్నిసార్లు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు.

జాతీయ సమైక్యత వేడుకలకు ఏర్పాట్లు చేయండి

- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఈ నెల 17 న తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అర్‌వీ.కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 17 న తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వేదిక, వీఐపీలు, అధికారులు, మీడియా, ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి, అర్బన్ తహశీల్దార్‌లకు సూచించారు. పరేడ్ మైదానంలో త్రాగు నీరు, పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా సాధించిన ప్రగతి సందేశం ప్రజలను ఉద్దేశించి చదువుటకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు క్రోడీకరించి జిల్లా కలెక్టర్ సందేశం రూపొందించాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిని ఆదేశించారు. రాష్ట్ర శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించనున్నట్లు తెలిపారు. పరేడ్ గ్రౌండ్‌లో దేశ భక్తి, ఐక్యతకు సంబంధించి స్కూల్ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డీఈఓను ఆదేశించారు. జిల్లా అధికారులందరూ వేడుకలకు హాజరు కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్, ఆర్డీఓ రవి, డీఎస్పీ (ఏఆర్) హనుమంతరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులను అందించాలి

- సబ్సిడీ ఎత్తివేసే ఆలోచనలో కేంద్రం
- ఐద్వా కేంద్ర కమిటీ సభ్యురాలు కేఎన్. ఆశాలత

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్రంలో గత 9 సంవత్సరాలుగా రేషన్ కార్డుల పంపిణీ లేదని, 14 రకాల నిత్యావసర సరుకులు సబ్సిడీ ధరలకు రేషన్ షాపుల ద్వారా అందించాలని ఐద్వా కేంద్ర కమిటీ సభ్యురాలు కేఎన్. ఆశాలత డిమాండ్ చేశారు. బుధవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువులు ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఆమె పాల్గొని మాట్లాడారు. నూతన రేషన్ కార్డులకు గత నాలుగు సంవత్సరాలుగా ఆన్‌లైన్ చేయడం జరిగిందని, నేటికీ అవి అమలుకు నోచుకోలేదన్నారు. నూతనంగా పెళ్లయి పిల్లలు కలిగిన వారికి రేషన్ కార్డులలో నమోదుకు అవకాశం లేదని, రేషన్ షాపులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, కిలోమీటర్ల మేర నడిచి వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. బియ్యం ఉచితంగా లభించినా ఆటో కిరాయిలు 50 అవుతున్నాయని, నూతన రేషన్ షాపులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలను ఎత్తేయాలని చూస్తున్నట్లు ఆరోపించారు. పెరుగుతున్న ధరలతో కొనలేని, తినలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. మహిళలు సరియైన ఆహార భద్రత లేకపోవడం వలన రక్తహీనతకు గురి అవుతున్నారని తెలిపారు. శిశు మరణాల రేటు భారతదేశంలో పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఆరోపించారు. మహిళలకు భద్రత కరువైందని, శ్రమకు తగ్గ వేతనం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్కరికి జీవిత బీమా కల్పించాలని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహించి సమస్యలు వెలికి తీశామని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం దశల వారి పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, పాతూరి గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. సుల్తానా, ఊర్మిళ, పూలమ్మ, గాద పద్మ, బొల్లెపల్లి మంజుల, సాయమ్మ, జయమ్మ, అండాలు, శైలజ, నూర్జహాన్, మరియమ్మ, లక్ష్మమ్మ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

అండర్ పాసింగ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నగేష్

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల జాతీయ రహదారిపై అండర్ పాసింగ్ బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు ఐతే వెంటనే పనులు ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో బుధవారం నిర్వహించిన సీపీఐ(ఎం) మున్సిపల్ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిట్యాలలోని కనక దుర్గ సెంటర్ వద్ద గల జాతీయ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండి రోడ్డు ప్రమాదాలు తరుచూ జరుగుతూ చాలా మంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అండర్ పాసింగ్ బ్రిడ్జి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు ప్రకటనలు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి పనులు చేపట్టకపోవడం వల్ల, ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని జాతీయ రహదారిపై ప్రయాణం చేయవలసి వస్తుందని పేర్కొన్నారు. ఈ నెల 14 న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమంతో పాటు ఇతర ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రుద్రారపు పెద్దులు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, మేడి సుగుణమ్మ, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఈసం రాజు, చంద్ర మౌళి,బద్దుల రమేష్, గోధుమగడ్డ వెంకట్‌రెడ్డి, తిరుపతి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య జయశంకర్ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కాంట్రాక్టర్ అధ్యాపకులకు క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం 9వ రోజు ఆచార్య వి గ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంజియూ దీక్ష శిబిరం వద్ద సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి రాజేశ్వరి, ఆఫ్రిన్, తదితరులు పాల్గొన్నారు.



సీఐటీయూలో చేరికలు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గం లోని డిండి, చందంపేట, నేరేడు కొమ్ము, చింతపల్లి, మల్లేపల్లి, వీటి నగర్ మండలాల నుంచి వివిధ సంఘాల నుండి ఆశా వర్కర్లు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి సమక్షంలో బుధవారం సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడారు. ఈనెల 14వ తేదీన క్లస్టర్ డాక్టర్స్‌కి, తహసీల్దార్, ఉన్నతాధికారులకు సమ్మె నోటీసులు ఇవ్వాలని సూచించారు. సమ్మె డిమాండ్లు నోటీసు ద్వారా అందజేసి 25 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె ప్రారంభించడానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు, లింగయ్య, రహీము, ఆశా కార్యకర్తలు సుజాత, విజయ, అనసూయ, పి.పుష్పలత, జ్యోతి, నిర్మల, విమలమ్మ, లావణ్య, కే.చిట్టి, లీలమ్మలతోపాటు వందమంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

'విశ్వవిద్యాలయ అభివృద్ధికి పునరంకితమవుదాం'

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



వ్యవస్థతోపాటు ఎదిగేందుకు కృషి జరగాలని, అందుకున్న కొద్దిపాటి గుర్తింపును బాధ్యతగా భావించి విశ్వవిద్యాలయ అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన గ్రహీత ఆచార్య అల్వాల రవి అన్నారు. బుధవారం ఎంజీ యూనివర్సిటీలో బిజినెస్ మేనేజ్మెంట్ శాఖ ఆధ్వర్యంలో. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఆచార్య అల్వాల రవికి నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విశ్వవిద్యాలయంలో ప్రతి ఒక్కరూ సొంత మనిషిలా తనను భావించి ఇన్నాళ్లు ఆదరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఓర్పు సహనం ఆశావాహ దృక్పథంతో ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి జరిపినప్పుడు వ్యవస్థలు తిరుగులేని శక్తిమంతంగా రూపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆకుల రవి, శాఖ అధిపతి డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దోపిడీదారులను తరిమికొట్టింది తెలంగాణ సాయుధ పోరాటమే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ ప్రాంతంలో నాడు నిజాం సైన్యాన్ని, రజాకార్లను, జమీందారుల గుండాలను తరిమి కొట్టింది కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన జరిగిన తెలంగాణ సాయుధ పోరాటమేనని, 230 సంవత్సరాల అసఫ్జాహీ నరహంతక దోపిడీదారుల నుండి ప్రజలని విముక్తి చేశారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. బుధవారం అన్నేపర్తి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కోటగిరి ఈశ్వరయ్య చిత్రపటానికి పూలమాలంకరణ చేసి మాట్లాడారు. నిజాం సైన్యం హిందూ జమీందారులు, రజాకారులు కలిసి హిందూ ముస్లిం అనే తేడా లేకుండా ప్రజలను దోపిడీ చేశారని వేట్టి చాకిరికి గురి చేశారని అన్నారు. బీజేపీ ఇతర పార్టీలు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొనలేదని అన్నారు. సాయుధ తెలంగాణ పోరాటంలో కులం, మతం, ప్రాంతం, హిందూ, ముస్లిం అని తేడా లేకుండా ఉద్యమించారన్నారు. సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరులందరినీ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించేలా చిత్రపటాలను, స్థూపాలను పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నలుపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు బొల్లు రవీందర్ కుమార్, నాయకులు తోటకూరి నరేందర్, సోమా అండాలు, కొండూరు స్వామి, అమరవాజీ దేవేందర్, మట్టపల్లి సైదులు, కొండూరు లక్ష్మమ్మ, నరాముల సైదులు, తోటకూరి ధనమ్మ, శంకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అకౌంటింగ్ అంశాలపై శిక్షణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పాఠ్యప్రణాళికలు , హాజరు నమోదును మరింత పారదర్శకం, సులభతరం చేసే ప్రక్రియలో భాగంగా బుధవారం ఎక్స్ట్రీమ్ ఇన్ఫర్మేషన్ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధికి నాగేందర్ డిజిటల్ విధానంలో లెసన్ ప్లాన్ నమోదు విధానం హాజరు నమోదు, అకౌంటింగ్ విధానం పై అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ తుమ్మ కృష్ణారావు, ఓఎస్‌డీ ఆచార్య అల్వాల రవి, ప్రిన్సిపాల్ ఆచార్య అన్నపూర్ణ, ఆచార్య రేఖ, డాక్టర్ ఆకుల రవి, డాక్టర్ శ్రీదేవి, డా. ప్రశాంతి, డా. మారం వెంకటరమణారెడ్డి , డా మద్దిలేటి, డా ప్రేమ సాగర్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
గురువారం | సెప్టెంబర్ 14. 2023 | www.navatelangana.com

షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-చివ్వెంల



మండలంలోని ఐలాపురం గ్రామపరిధిలోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో షీ టీమ్స్, సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట షీ టీమ్ ఇంచార్జ్ ఏ ఎస్ఐ పాండు నాయక్ మాట్లాడుతూ పిల్లల భద్రత, మహిళల భద్రత రక్షణ, 100 డైల్ గురించి, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, భరోసా సెంటర్ గురించి, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి, సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థిని విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆట, పాటల ద్వారా విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ యల్లారెడ్డి, పోలీస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, చారి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డీపీఓ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-ఆత్మకూర్ (ఎస్)



మండల పరిధిలోని ఏనుబాముల గ్రామంలో బుధవారం డీపీఓ యాదయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామ పంచాయతీలోని పలు రికార్డులను పరిశీలించి అనంతరం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో పారిశుద్య పనులపై గ్రామ అధికారులు శ్రద్ధ వహించాలని అన్నారు. పారిశుద్ధ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అక్కడక్కడ వీధుల వెంట చెత్త మురికి నీరు ఉండడం తో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ కూడా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.కె మీరా, పంచాయతీ కార్యదర్శి సర్వర్ ఖాన్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

తారు రోడ్డు ఎప్పుడు పూర్తవునో..?

- మండల కేంద్రానికి రావాలంటే తప్పని తిప్పలు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

మండలంలోని తుమ్మల పెన్పహాడ్ గ్రామం నుండి ఆత్మకూరుఎక్స్ రోడ్డు వరకు 3 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ రోడ్డు వెంట తుమ్మలపెన్పహాడ్, కోటపహాడ్, శెట్టిగూడెం , గ్రామాలతో పాటు ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రజలు ప్రయాణం చేస్తూ వుంటారు. మండల కేంద్రం నుండి ఖమ్మం వెళ్లాలంటే ఈ రహదారి వెంట వెళ్లాలి .రహదారి పూర్తి కానందున 6 కిలోమీటర్లు ఎక్కువ దూరం ప్రయాణ%శీ% చేస్తున్నారు. తుమ్మలపెన్ పహాడ్ గ్రామం నుండి కొంత దూరం వరకు తారు రోడ్డు వేసి నిలిపివేశారు. ఇంకా కొంత దూరంరెండు కిలోమీటర్లు రోడ్డు వేస్తే ఆత్మకూరు ఎక్స్ రోడ్డు వరకు తారు రోడ్డు ఉంటుంది. ఈ రోడ్డు వెంట వ్యవసాయ బావికి వెళ్లే రైతులు వ్యవసాయ కూలీలు ఇతర గ్రామాల నుండి ప్రజలు నిత్యం మండల కేంద్రానికి వెళుతుంటారు. ఏదైనా పనిమీద మండల కేంద్రానికి వెళ్లాలంటే తప్పని తిప్పలు అన్నట్లుగా ఉంది ప్రజలు ప్రయాణం చేయాలంటే పరిస్థితి. వర్షం వస్తే బురదకు ఈ రహదారి పై నుండి వెళ్లాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తారు రోడ్డు మంజూరు అయిందని అధికారులు చెబుతున్నారు. ఆలస్యం ఎందుకు చేస్తున్నారు. ఇకనైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే తారు రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించాలి పీవైఎల్‌జిల్లా అధ్యక్షులు-నల్లగొండ నాగయ్య



తుమ్మలపెన్పహాడ్ నుండి ఆత్మకూర్ఎక్స్ రోడ్డు వరకు వేయాలని గతంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేసి ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశాం.ఇకనైనా ఆ రెండు కిలోమీటర్ల దూరం వరకు తారు రోడ్డు వేయాలని కోరుతున్నాం.

అనాథలం..మాకూ ఇవ్వండి దళితబంధు

నవతెలంగాణ-నాగారం

దళితుల కోసం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం తమకి కేటాయించాలని వంగూరి దివ్య వంగూరి సంధ్య అనే ఇద్దరు అక్కచెల్లెళ్లు ముఖ్యమంత్రి కేసీఆర్‌కి బుధవారం పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరం పంపారు. నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన వంగూరి సంధ్య (20), వంగూరి దివ్య (19) (ఎస్సీ (మాదిగ) ఇద్దరు అనాథ అక్క చెల్లెలు 20 సంవత్సరాలలోపు వయసు వారే. ఒకరేమో ఇంటర్ పూర్తి చేశారు. మరొకరు డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. వాళ్ల 8 ఏళ్ళ వయసులో ఉన్నప్పుడు తల్లి వంగూరి రేణుక రొమ్ము క్యాన్సర్‌తో చనిపోయింది. దాని తరవాత కొద్ది కాలానికే తండ్రి వంగూరి కిష్టయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితం అయ్యాడు. ఆయన అలన పాలన ఈ ఇద్దరు పిల్లలే చూసుకుంటూ ఇద్దరు చదువుకుంటూ కులిపనులు పనులు చేస్తూనే ఇంతకాలం తండ్రిని సాదుకుంటు వచ్చారు. నెల రోజుల క్రితం(06 ఆగస్ట్ 2023) నాడు తండ్రి కూడా చనిపోయాడు. ఇలా తాము ఇంత చిన్న వయసులోనే తల్లిదండ్రులిద్దరూ చనిపోవటం ఆ పిల్లలని మానసికంగా కృంగదీసింది. చివరికి తండ్రి అంత్యక్రియలు కూడా సొంత ఖర్చులతో జరపాలేని పేదరికంలో ఉన్న ఆ అక్క చెల్లెలకి మానవత్వం ఉన్న కొంత మంది అండగా నిలిచి కొంత ఆర్థిక సహకారం అందించటంతో తండ్రి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఇప్పుడు తమకి ఎవరు లేక ఒంటరిగా మిగిలిపోయామని బోరున విలపిస్తున్నారు. తమకి అస్తి పాస్తులు కూడా ఏమీ లేవని తమ మంచి చెడూ చూసుకునే వారు కూడా ఎవరూ లేకపోవడంతో అమ్మ నాన్న లేని ఇద్దరు అనాథలు అయిన ఈ అక్క చెల్లెళ్ళు ఇద్దరూ తమకు కేసిఆర్ ఏ పెద్దదిక్కు కావాలని తమ కాళ్లపై తాము నిలబడి బ్రతకడానికి, స్వయం ఉపాధినీ ఎంచుకొని తమ జీవనం కొనసాగించటానికి రాష్ట్ర ప్రభుత్వం దళితుల ఎదుగుదల కొరకు ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని తమకు ఒక యూనిట్ కేటాయించి కేసీఆర్ తమకు అండగా నిలవాలని కోరుకుంటూ తమ బాధని పోస్ట్ కార్డు ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ఉత్తరం పంపారు. ఎంతో మందికి దళిత బంధు పథకం ద్వారా సహాయపడి వారి బతుకుల్లో మార్పులు తీసుకొచ్చిన కేసీఆర్ అమ్మ నాన్న లేని తమకి కూడా దళిత బంధు పథకం ఇచ్చి అమ్మ నాన్న అన్ని తానే అయ్యి తమ బతుకుల్లో మార్పులు తీసుకురావాలని తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కూడా స్పందించి తమ చెల్లెల లాగా అనుకొని తమపై మానవత్వం చూపి మాకు అన్నలాగ ఉండాలని ఆ పిల్లలు వేడుకుంటున్నారు.

'ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకపోతే యుద్ధమే'

నవతెలంగాణ-చివ్వెంల

ఈనెల 18 నుంచి జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును పెట్టకపోతే బీజేపీ నేతలతో యుద్ధం చేస్తామంటూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి, మండల ఇన్చార్జి బొడ్డు విజయ్ కుమార్ కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఇచ్చిన హామీని తొమ్మిదేళ్లు గడిచినా అమలు చేయలేదన్నారు. రిలే నిరాహార దీక్షలు ఈ నెల 22 వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర నియోజకవర్గ ఇన్చార్జి పుట్టల మల్లేష్, మండల కన్వీనర్ చెరుకుపల్లి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు మొండి కత్తి జానకి రాములు, సిరపంగి లింగస్వామి,యాసాని లింగస్వామి,పాల్వాయి ప్రభాకర్, విక్రమ్, ఒంటెపాక చింటు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలగా మార్చాలంటూ కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లా కేంద్రాల్లోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ ఎయిడెడ్ కళాశాలను ప్రభుత్వ కళాశాలగా మార్చాలంటూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్ మాట్లాడుతూ 1971 లో ప్రారంభమైన 52 సంవత్సరాలుగా నేటికీ నడుస్తున్న కళాశాల స్థలంను ఇతర విద్యాసంస్థలకు వాడడం వలన భవిష్యత్తులో డిగ్రీ చదవనున్న విద్యార్థులకు తీవ్రమైన నష్టం జరిగే పరిస్థితి ఉందన్నారు. కావున తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని కళాశాలను ప్రభుత్వ కళాశాలగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు పుల్లూరి సింహాద్రి, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, షేక్ రహీం,కపాసాటి విష్ణు, వంటల తేజ,కోదూరు భాస్కర్, ధరవత్ తనుష్, తులసి రేఖ్య,గుండ్ల లోకేష్, షేక్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలందాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలైన గృహలక్ష్మి, బీసీ బంధు, దళిత బంధు లను అందించాలని సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం డేవిడ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. జిల్లాలో గృహలక్ష్మి పథకానికి 48,752 మంది అర్హత సాధించినట్లు అధికారులు చెబుతున్నారు. కానీ నియోజకవర్గానికి కేవలం 3000 ఇండ్లు ఇస్తే మిగతా 36752 మంది పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను అనర్హులకు ఇవ్వడం వలన పేదలు, పేదలుగా మిగిలిపోతున్నారన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ కి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్,పార్టీ జిల్లా నాయకులు అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, డివిజన్ నాయకులు కారింగుల వెంకన్న, దేశోజు మధు, నాయకులు వీరబోయిరమేష్, దుర్గయ్య, సుందరయ్య, మచిరెడ్డి, వీరణాయక్ తదితరులు పాల్గొన్నారు.

అంజిగౌడ్ కుటుంబానికి అండగా చిన్ననాటి స్నేహితులు

నవతెలంగాణ-పాలకీడు



అకాల మరణం చెందిన కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు. మండలంలోని బొత్తలపాలెం గ్రామానికి చెందిన వల్లపుదాసు అంజి గౌడ్ (35) అనారోగ్యంతో పది రోజుల క్రితం మరణించారు. వృత్తిరీత్యా ఆటో మెకానిక్ అయిన తనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. అయితే తమతో పాటు చదువుకున్న స్నేహితుడు మరణం పట్ల తోటి స్నేహితులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే తమని వదిలి వెళ్ళటాన్ని జీర్ణించుకోలేకపోయారు. వివిధ వృత్తి వ్యాపకాలలో ఉన్నవారు కలిసి 80 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ఆ కుటుంబానికి అందించారు. స్వర్గీయ తన స్నేహితుని కూతురి పేరున ఆ పైకాన్ని డిపాజిట్ చేయాలని సూచించారు. సాయం అందించిన చిన్ననాటి స్నేహితులను గ్రామస్తులు, బంధువులు అభినందించారు.

రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం రసా భాగా మారింది. ఎంపీటీసీలు, ఎంపీపీ ఒకరిపై ఒకరు తీవ్ర పదజాలంతో విమర్శలు చేసుకున్నారు. నిధుల కేటాయింపు విషయంలో తీవ్రమైనచర్చ జరిగింది. ఎంపీపీ, అధికార బీఆర్ఎస్ పార్టీ సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. వీధి పోరులాగా మండల సర్వసభ్య సమావేశం జరిగింది. తీర్మానం పుస్తకాలను ఎంపీపీ దాచిపెట్టి ఇవ్వడం లేదని సభ్యులు వాదించారు. అటువంటిదేమీ లేదని ఎంపీపీ తెలియజేశారు. కో ఆప్షన్ సభ్యుడు కూడా నిధులు వెచ్చించాలని ఎంపీపీ కోరగా మిగతా ఎంపీటీసీ సభ్యులు వ్యతిరేకించారు. గత కొంతకాలంగా ఎంపీపీ, ఎంపీడీవో కార్యాలయంలోని సిబ్బందికి ఒకరికి ఒకరికి పడకపోవడంతో తీవ్రమైన ఆరోపణలు చేసుకుంటున్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఎంపీటీసీలు, ఎంపీడీవో శాంతకుమారి, అధికారులు పాల్గొన్నారు.

ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటు హక్కు దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దార్ రమణారెడ్డి సూచించారు. బుధవారం తిరుమలగిరి మండల కేంద్రం శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాల, మరియు ప్రగతి డిగ్రీ కళాశాల లో నిర్వహించిన ఓటు హక్కు అవగాహన సదస్సులో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాఘవేంద్ర కళాశాల కరెస్పాండెంట్ తీగుళ్ల శ్రీనివాస్, ప్రిన్సిపల్ నెల్లుట్ల రాజు, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపకులు సురేందర్, లింగయ్య, వేమన తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు నియోజకవర్గ సాయి క్రీడా పోటీలలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా వారికి జనసేన పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు కబడ్డీ క్రీడలకు సంబంధించిన జెర్సీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ఉల్లాసాన్ని మానసిక సైర్యాన్ని శారీరక సామర్థ్యాన్ని పెంచుతాయన్నారు. విద్యార్థులు దేశం పట్ల అంకితభావం నిబద్ధతతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వెంకటప్పయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్ , ఉపాధ్యాయ బృందం, కిరణ్, ఫహీం, నాగరాజు, చరణ్, శ్రీను, నాగార్జున పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-పెన్ పహాడ్

క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఎన్ అన్నారం పాఠశాలలో మండలంలోని పాఠశాల విద్యార్థులకు రెండు రోజులు నిర్వహించే క్రీడా పోటీలను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీసాల రమణదేవయ్య, మండల విద్యాధికారి రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు, వస్త్రాం, పిఈటిలు శ్రీనివాసులు, మైసయ్య, ఆశోక్, శ్రీలత, విజయలక్ష్మి, జానకి, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

స్పాట్ అడ్మిషన్లకు అవకాశం

నవతెలంగాణ-నాగారం

నాగారం మండల పరిధిలోని పసునూరు ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్, 6,7,8,9 తరగతులు యందు మిగిలి ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్‌కు అవకాశం కలదని బుధవారం ప్రిన్సిపాల్ కుంట రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 వరకు స్పాట్ అడ్మిషన్స్ జరుగుతాయని, అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు.

గోపయ్యకు నివాళులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి గోపయ్య అనారోగ్యంతో బుధవారం మృతిచెందగా ఆయన మృతదేహానికి ఎంపీపీ నెమ్మాది భిక్షం పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు ఉప్పల ఆనంద్, వెంకటేశ్వర్లు, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి మామిడి రేవతిపరంధాములు ఉన్నారు.

సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగుతాం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మద్దిరాల

తెలంగాణ సాయుధ పోరాట యోధుల అడుగుజాడల్లో ముందుకు నడుస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని దుపహాడ్, లింగాల గ్రామాల్లో తెలంగాణ సాయుధ పోరాట యోధులు అమరవీరులకు నివాళులర్పించి ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కరించాలంటే అది ఎర్రజెండా పక్షాన్ని జరుగుతే తప్ప మరో జండా వల్ల కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యుడు వీరబోయిన రవి, మండల కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు, రణపంగ బుచ్చిరాములు, సాలయ్య, ముత్తయ్య, మధు, అనిల్, సుమీల తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల: సెప్టెంబర్ 10 నుండి 17వ తేదీ వరకు జరుగుతున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఈనెల 16వ తేదీన మద్దిరాల మండలంలోని గ్రామ గ్రామాన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ సభలు నిర్వహించనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి తెలిపారు. బుధవారం మండలంలోని జి కొత్తపల్లి గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ శాఖ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం సిపిఎం మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్ నాయకులు బ్రహ్మచారి వీరయ్య చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: తెలంగాణ సాయుధ పోరాటం రైతాంగం బీజేపీకి, ఆర్ఎస్‌కు పోరాడంతో సంబంధం లేదని, సాయుధ పోరాటం స్ఫూర్తితో ప్రజాఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కే.యాకూబ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండవ సైదులు, రామ్ తిరుపతయ్య, మన్సూర్ అలీ, చామకుర్తి వెంకటప్పయ్య, భత్తిని రాములు, నరసయ్య, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

తిరుమలగిరి: వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని 4వేల మంది ప్రాణాలు అర్పించిన త్యాగ చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు పేర్కొన్నారు. సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా తిరుమలగిరి మండల కేంద్రంలో బుధవారం సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొని మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం, దోపిడీ విముక్తి కోసం నీ బాంచని కాల్ మొక్త దొర అన్న మట్టి మనుషుల చేత ఆయుధాలు పట్టించి జమిందారి జాగిర్దారి నిజాం ప్రభువుల దోపిడికి వ్యతిరేకంగా పేదలు దళితులు గిరిజనులు సబ్బండ వర్గాలు పోరాడి 10 లక్షల ఎకరాల భూమి పంచి 3000 గ్రామాలలో గ్రామ రాజ్యాల్ని ఏర్పాటుచేసిన చరిత్ర కమ్యూనిస్టులదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, కడెం లింగయ్య, మిట్టపల్లి లక్ష్మీ, అబ్రహం, మరియు వనం సోమయ్య, దూపటి రాములు, పోతురాజు వెంకటయ్య, చిత్తలూరు సోమయ్య, బిక్షమాచారి, రాయల రాజకుమార్, కొమ్ము నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు ఇరిగెలు లింగారెడ్డి ఆశయాలు కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండునాయక్, మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని చౌటపల్లిలో సాయుధ పోరాటవారోత్సవాలలో భాగంగా ఆయన స్థూపం వద్ద ఘనంగా నివాళు లర్పించి మాట్లాడారు. నాడు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన రైతాంగ సాయుధ పోరాటంలో ఇరిగిల లింగారెడ్డిది గొప్ప పాత్ర అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎస్.జగన్ మోహన్‌రెడ్డి, కే.వెంకట్‌రెడ్డి, కే.కోటయ్య, పొడిచెట్టి రాము, చల్ల లింగయ్య, బి.శంబయ్య, జీ.సత్యం, ఇరిగి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధరలు తగ్గించకపోతే గద్దె దించడం ఖాయం

నవతెలంగాణ-మోతె

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలు వచ్చినప్పుడు ఎన్నికల స్టంట్‌లు వేయకుండా పెరుగుతున్న ధరలను తగ్గించకపోతే ఆ ప్రభుత్వాలను ప్రజలు గద్దె దించటం ఖాయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని రావి పహాడ్ బిక్యతండ గ్రామాల్లో గ్రామశాఖ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు సోమ గాని మల్లయ్య బానోతు లచ్చిరాం రావిపాడు గ్రామ కార్యదర్శి కే గోపయ్య బి క్య తండ గ్రామ కార్యదర్శి బానోత్ కిషన్ నాయకులు వెలుగు మధు చేగువేరా బాపనపల్లి నాగయ్య బానోతు చంద్ర నాయక్ ములకలపల్లి మల్సూరు రాములు ఎర్రబోయిన మల్సూరు పాల్గొన్నారు.

మహాలక్ష్మి దేవాలయ పర్యవేక్షణలోనే నూతన కమిటీ

సర్పంచ దొంగల లక్ష్మీనారాయణ

నవతెలంగాణ- కోదాదరూరల్



మహాలక్ష్మి దేవాలయం నూతన కమిటీ పర్యవేక్షణలోనే అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రామ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో మహాలక్ష్మి దేవాలయ ఆవరణలో గ్రామస్తులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామస్తులు అనేకమంది దాతలుగా వ్యవహరించి దేవాలయ నిర్మాణానికి సహకరించారన్నారు. ప్రస్తుతం గుడి పూర్తయిన తర్వాత సొంతంగా ట్రస్ట్ ఏర్పాటు చేసుకుని నిర్మాణానికి సహకరించిన దాతలను అవమానపాలు చేస్తూ ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న నగదు ఎటువంటి లెక్కలు చూపకుండా గుడి మొత్తం నాదే అన్న రీతిలో వ్యవహరిస్తున్నాడు అని ట్రస్ట్ చైర్మెన్ గురునాథం మీద గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయానికి ఇచ్చిన భూమి కాకుండా మిగతా రెండు మూడు కుంటల భూమిని ఆక్రమించుకున్నాడని తెలిపారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి ఇబ్బందుల పాలు చేస్తున్నాడని తెలిపారు. ఇటీవల నూతన కమిటీని ఎన్నిక చేసామని ఆ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయం లో అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం నూతన కమిటీలో అధ్యక్షులుగా గురునాథం ఉంటాడని తెలిపారు. ఇంతవరకు జరిగిన లెక్కలను చూపించాలని లేనిపక్షంలో గ్రామపంచాయతీ గ్రామస్తుల ఆధ్వర్యంలో దేవాలయం నిర్వహణ కార్యక్రమాలు నిర్వహిస్తామని అధ్యక్షుడిగా నేను ఉంటానని ఎంత ఖర్చైనా భరిస్తానని దేవాలయ అభివృద్ధికి గ్రామస్తులు అందరూ కృషి చేస్తున్నారని తెలిపారు. దేవాలయం ఎవరి ఒక్క సొత్తు కాదు అని గ్రామస్తులు ముక్తకంఠంతో తెలిపారు. గ్రామస్తులు వారికి జరిగిన అవమానాలను అవినీతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మమ్మ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడుతాం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సీపీఐ(ఎం)నాయకురాలు నాగులపాటి అన్నారం గ్రామ మాజీ సర్పంచ్ ధనియాకుల లక్ష్మమ్మ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడుతామని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి అన్నారు. బుధవారం వారి గృహానికి వచ్చి లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, లక్ష్మమ్మకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ తుదిశ్వాస వరకు ఎర్రజెండా పట్టుకొని ప్రజా సమస్యలపై పోరాడిన లక్ష్మమ్మ జీవితం ఆదర్శనియమన్నారు. కార్యకర్తల కన్నతల్లిగా అనేక నిర్బంధాలు ఘర్షణలు జరుగుతున్న క్రమంలో పార్టీని కాపాడుకోవడంలో లక్ష్మమ్మ పాత్ర క్రియాశీలకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్, సిద్ధిపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరవింద్, దాసరి ప్రశాంత్, నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, కమ్మంపాటి శంకర్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బానోత్ వినోద్, మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి సైదానాయక్, ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వెంకటేశ్వర్లు, శ్రీను, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

'ఆయుష్మాన్'ను సద్వినియోగించుకోవాలి

మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-కోదాదరూరల్

ఆయుష్మాన్ భవ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి అర్బన్ పిహెచ్ సిలో ఆయుష్మాన్ భవ పథకాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సుపరిడెండెంట్ డాక్టర్ నరసింహ, డాక్టర్ సురేష్, డాక్టర్ విజయ్, డాక్టర్లు రాకేష్, వైష్ణవి సుమంజలి, నర్సింగ్ సుపరిడెండెంట్ మంగమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్లిష్ట ఆపరేషన్ సక్సెస్

నవ తెలంగాణ-సూర్యాపేట

సంక్లిష్ట ఆపరేషన్‌ను హెల్తీ పై హాస్పిటల్ మరోసారి విజయవంతంగా పూర్తి చేసింది. బుధవారం జనగాం జిల్లా దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కడారి నరసింహారెడ్డి అనేక దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతూ తుంటి పూర్తిగా రెండువైపులా మార్చాల్సిన పరిస్థి ఏర్పడగా ఆపరేషన్ చేయడం సంక్లిష్టమైననప్పటికీ హెల్తీ పై ఆస్పిటల్ వైద్యులు విజయవంతంగా ఆపరేషన్ చేశారు. దీంతో అతను లేవలేని స్థితి నుంచి పూర్తిగా కోలుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కీళ్ల మార్పిడి వైద్య నిపుణులు డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ విక్రమ్, డాక్టర్ గిరిధర్ నాయక్ ,వైద్య సిబ్బంది, హాస్పిటల్ యాజమాన్యం అందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

విగ్రహాల ప్రతిష్టాపనకు పోలీసుల అనుమతి తప్పనిసరి

డీజేలకు అనుమతి లేదు:ఎస్సై విష్ణు

నవతెలంగాణ-చివ్వెంల

వినాయక చవితిని పురస్కరించుకుని మండలంలో పందిళ్ళు మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించదలచిన వారు తప్పని సరిగా ముందస్తు ఆన్లైన్ లో అప్లై చేసి పోలీసుల అనుమతి పొందాలని ఎస్సై విష్ణు తెలిపారు. అలాగే డీజేలకు పర్మిషన్ లేదని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా మండపం వద్ద పాటించవలసిన నియమ నిబంధనలు మరియు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలను తెలియజేశారు. 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్ లలో తెలిపి, ఆన్లైన్ లో అనుమతి కొరకు అప్లై చేసుకోవాలన్నారు. ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ ఏరియాలలో పగలు 55, రాత్రి 45 డెసిబల్స్ కు మించకుండా ఉండే విధంగా స్పీకర్లను ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలి.

అర్హులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

దళిత బంధు కేటాయింపులో తమకు అన్యాయం జరిగిందంటూ మండల పరిధిలోని పెదనేమీల, తాళ్ళ సింగారం గ్రామానికి చెందిన దళితులు బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో ఇందిరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ దళిత బంధు ఇవ్వాలని అన్నారు. దళిత బంధు పథకం కేటాయింపులో కుల వివక్షత చూపారని ఆరోపించారు. అనంతరం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దనేమిలా తాళ్ల సింగారం గ్రామానికి చెందిన దళితులు వినయ్, సందీప్, రాంబాబు, మహేష్, వరుణ్, దిలీప్ సురేష్, అమర్ కమలాకర్, ఎం సైదులు వి సుధాకర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం మహాధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-హుజూర్ నగర్‌టౌన్

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తండ రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కుక్కడపు రామకృష్ణ, నోముల వెంకన్న, బోడ సైదులు, నాయకులు గురవయ్య పాల్గొన్నారు.

గరిడేపలి: కల్లుగీత కార్మికుల మహాధర్నాను జయప్రదం చేయాలని కేజీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మి సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు తుమ్మల సైదయ్య, జిల్లా సహాయ కార్యదర్శి తండ రమేష్, జిల్లా కమిటీ సభ్యులు నోముల వెంకన్న పాల్గొన్నారు.

చెవిలో పువ్వుతో అంగన్వాడీల నిరసన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట మూడవరోజు కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మెలో భాగంగా అంగన్వాడీలు చెవిలో పువ్వులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల మండల అధ్యక్షురాలు భాస్కరమ్మ, లక్ష్మి, మంజుల, జయమ్మ, లలిత, మంగమ్మ, జానీబేగం, వసంత, వెంకటమ్మ విజయ, లీలమ్మ, సుజాత, ఊర్మిళ, బుజ్జమ్మ, దేవరాణి తదితరులు పాల్గొన్నారు.

పోషణ మాస ఉత్సవాలు

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని కీతవారిగూడెం వెలిదండ గ్రామంలో పోషణ మహొత్సవాల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ సెంటర్ల నిర్వాహణ, సెంటర్ పరిధిలో ఆరోగ్యలక్ష్మీ కార్యక్రమం రాష్ట్రం ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా నిర్వహిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలు నిర్వహించి గర్భిణీ బాలింతలకు, చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందిస్తున్నారని తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు అందుకున్న లక్ష్మీ ప్రసాద్

నవతెలంగాణ -ఆలేరుటౌన్

యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి , స్వచ్ఛ సర్వేక్షన్ 2023 అవార్డును ,బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి , కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా, ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామ సర్పంచ్, ఆరుట్ల. లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ చింతకింది. రామకృష్ణ అందుకున్నారు. ఐదువేల జనాభా మించిన గ్రామపంచాయతీ క్యాటగిరిలో, మండలంలోని కొలనుపాక గ్రామం స్వచ్ఛ పర్యవేక్షణలో నిలిచింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో. జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపి ఓ,ఎంఎ. సలీం, డిపిఓ ,డిఎల్పిఓ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సెమినార్‌ను జయప్రదం చేయండి

- ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ- రామన్నపేట



వచ్చేనెల 1న ది కాన్సిట్యూషన్ అండ్ వీ ది పీపుల్ అనే అంశంపై ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎస్‌వికేలో నిర్వహించే సెమినార్‌ను జయప్రదం చేయాలని ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సెమినార్ లో సుప్రీంకోర్టు, హైకోర్టు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, మేధావులు పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. రాజ్యాంగంపై జరుగుతున్న దాడులు, పౌర హక్కుల ఉల్లంఘన, పేదరికం, నిరుద్యోగం లాంటి సమస్యల పై చర్చించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగత్, యాదాసు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని కోరారు. సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె బుధవారం మూడో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా చెరుపల్లి మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్రంలో సుమారుగా 70 వేల మంది అంగన్వాడీఉద్యోగులు పనిచేస్తున్నారని, వారికి చట్టబద్ధ సౌకర్యాలు లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేటికీ కల్పించడం లేదని, అంగన్వాడి ఉద్యోగులు చాలా నష్టపోతున్నారని మన పక్కనే ఉన్న తమిళనాడు పాండిచ్చేరి రాష్ట్రాలలో అక్కడ తమిళనాడు,కర్ణాటక రాష్ట్రంలో అంగన్వాడి ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇచ్చారని, పశ్చిమ బెంగాల్, కేరళ ,అస్సాం రాష్ట్రాల్లో రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కూడా అంగన్‌వాడీలకు సౌకర్యాలు కల్పించాలని, పర్మినెంట్ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని ఈఎస్ఐ బీమా సౌకర్యం కల్పించాలని పని



యాదగిరిగుట్ట

భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమాకుమారి, సిహెచ్ రమాకుమారి, నాయకులు శ్యామల, భువనేశ్వరి, అనిత, జ్యోతి జయమ్మ అంజమ్మ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులుకొల్లూరి ఆంజనేయులు ,అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట మండల సెంటర్లో అంగన్వాడీ



భువనగిరిరూరల్

ఉద్యోగుల సమ్మె బుధవారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మార్వో ఆఫీస్ నుండి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి పాదాల వరకు సీఐటీయూ ఆధ్వర్యంలోభారీ ర్యాలీ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు అంకం శోభ ,కుసుమ ,కళ్యాణి ,గుడ్ల సునీత ,గడ్డం పాపమ్మ ,రాంపల్లి వరలక్ష్మి ,రమాదేవి ,శోభారాణి ,సరిత ,విజయలక్ష్మి ,సునీత, సువర్ణ ,సత్యలక్ష్మి ,శోభ ,మంగ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట: కొన్ని సంవత్సరాల నుండి అరకురా వేతనాలతో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు కనీస వేతనం అందజేయాలని అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు చేస్తున్న మూడో రోజు దీక్షలో పాల్గొని ఆమె ప్రసంగించారు. కనీస వేతనం రూ.26000 ఇవ్వాలి డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు గిరెడ్డి పద్మ, భాగ్యలక్ష్మి, స్వప్న, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని వ్యవసాయ, కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి. పౌలు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, చెక్క. వెంకటేష్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ముందు ,అంగన్వాడి టీచర్లు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం మూడవరోజు కు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 115 మంది తమ అభ్యర్థులను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది కానీ, అనేక సంవత్సరాల నుండి అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మరిగాడు.రమేష్ , సంఘీ.రాజు, యూనియన్ అంగన్వాడి రామా, లక్ష్మి, జ్యోతి, బొమ్మ కట్టి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వెట్టి జీవుల ఎర్రమందారం రావి నారాయణరెడ్డి

నవతెలంగాణ - భువనగిరి

నైజాం రాజ్యాన క్రూర పాలనలో శ్రామిక జనపక్షపాతివై, ఉద్యమాల వెల్లువై,ప్రజలకు అండ దండగా నిలిచి బేడీలు వేసిన, జైళ్లలో తోసిన నిజాం నిరంకుశ బానిస సంకెళ్లు తెంచ. సమరాన్ని సాగించ ముందుకేగినట్టి ధైర్యశాలివై వెట్టి జీవుల బతుకుల్లో వెలుగుదీపం, ఎర్రమందారం రావి నారాయణరెడ్డి. తెలంగాణ ప్రజలు నిజాం నిరంకుశ పాలన కింద నలుగుతున్న కాలమది జమీందారుల జబర్దస్త్ కి ప్రకృతి వైపరీత్యాలకు దుర్భరమైన ఆర్థిక పరిస్థితులు నెలకొన్న సమయం. హైదరాబాద్ రాష్ట్రాన్ని నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ పరిపాలిస్తున్న రోజులలో తెలంగాణ ప్రజల జీవనస్థితిగతులను గమనిస్తే హృదయ విదారకరమైన దృశ్యాలు అడుగడుగున కనబడతాయి. ప్రజలు బతుకు భారాన్ని మోయలేక దినదినం కృంగిపోతూ కష్టజీవుల వద్ద బాధలు, గాథలు, బీటలు బారిన కోటగోడలు కనబడతాయి. నిజాం రాచరికపు ఉక్కు పాదాల కింద నలిగిన శిస్తు, మానవ కళేబరాలు కార్చిన కన్నీటి బిందువుల తగులుతాయి. నిజాం పరిపాలనలో దొరలు దేశ్ ముఖ్ లు సాగించే దౌర్జన్యకాండ నాడు నిత్య కృత్యమైనది. పౌర హక్కులు మానవ హక్కులు ప్రజల భాష, సాంస్కృతి, సాంప్రదాయాలకు అనగదొక్కబడ్డాయి ప్రజల మనసును కాల్చివేశాయి. ప్రజాశక్తి ప్రజ్వరితమై మంటలు దహనంలా వ్యాపించాయి..ఈ మహోజ్వాల ప్రజా చైతన్య హోమం నుండి పుట్టిన అగ్ని శిఖరం రావి నారాయణరెడ్డి. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని భువనగిరి మండలం బోల్లెపల్లి గ్రామంలో 1908 జూన్ 7న దొరల కుటుంబంలో జన్మించారు. నిజాం కళాశాలలో విద్యార్థిగా ఉన్న కాలంలో మహాత్మా గాంధీ ఆత్మకథ చదివి ప్రభావితులయ్యారు. 1930లో కాకినాడలో నిర్వహించిన సత్యాగ్రహం లో పాల్గొని తన సొంత గ్రామమైన బోల్లెపల్లి గ్రామంలో ఖాదీ ఉత్పత్తి గ్రామాన్ని స్థాపించారు. హరిజన సేవా సంఘాన్ని ప్రారంభించి వాటి కార్యక్రమాలకు తెలంగాణ అంతట సాగించారు జోగిపేటలో నిర్వహించిన మొదటి ఆంధ్ర మహాసభకు దేవరకొండలో నిర్వహించిన రెండవ ఆంధ్ర మహాసభకు కాలినడకన రావి నారాయణరెడ్డి వెళ్లారు. 1938లో ప్రజా నాయకులు నిర్వహించిన సత్యాగ్రహ దళంలో చేరి అరెస్టు అయ్యారు. రెండు నెలల జైలు జీవితం గడిపారు. విడుదలైన అనంతరం కమ్యూనిస్టు పార్టీకి ప్రభావితు ఆ పార్టీలో సభ్యత్వం తీసుకొని సంఘంలో చేరారు 1942 - 43 లో జపాన్ వ్యతిరేక దినోత్సవం బహిరంగ సభకు రావి నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు 1943 విజయవాడలో నిర్వహించిన కిసాన్ సభకు హాజరయ్యారు. చారిత్రాత్మకమైన 11 వ ఆంధ్ర మహాసభ 1944లో భువనగిరి లో రావి నారాయణరెడ్డి అధ్యక్షతన సభ నిర్వహించారు ఆ ఆంధ్ర మహాసభ లో అతివాదులు మితవాదులుగా విడిపోయారు. రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి ముగ్దం మోహినిద్దీన్లు నాయకత్వంలో కొనసాగిన సాయుధ పోరాటం ఉధృతంగా మారింది.



ఆంధ్ర మహాసభకు అధ్యక్షులుగా కమిటీ నిర్ణయం మేరకు తెలంగాణ నిజాం విముక్తి పోరాటాన్ని పోరాటాన్ని సాయిధరైతంగా విప్లవ పోరాటముగా మార్చి ప్రజలు సాయుదులుగా కావాలని పిలుపునిచ్చారు. మారుతున్న రాజకీయాలకు అనుగుణంగా విప్లవ సైనిక దళంగా తీర్చిదిద్దారు. గెరిల్లా పోరాట స్థాయికి దీనిని తీసుకెళ్లారు. బరిసెలతో ప్రారంభమైన ఈ పోరాటం బంధుకులకు వరకు కొనసాగింది. ఆంధ్ర మహాసభ గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి పోటీ ప్రభుత్వాన్ని నడిపించారు. సుమారు నాలుగువేల గ్రామాలను విముక్తి చేశారు. నిజాం పోలీసులకు దొరలకు అండగా రజాకార్లు పుట్టుకొచ్చారు. నిజాం పోలీసులు, రజాకార్లు, దొరలు ఏకమై గ్రామాలపై దాడి చేసి ప్రజలను చిత్రహింసలు పెట్టారు. మనుషులను గడ్డివాములలో సజీవ దహనం చేసి పైశాచికంగా ఆనందపడేవారు. మహిళలపై దాడులు అత్యాచారాలకు, సామూహిక మహిళా నగ్న బతుకమ్మ ఆడిపించే దురాగతాలకు అంతులేకుండా పోయింది. గ్రామ గ్రామాన ఎర్రజెండా స్ఫూర్తితో అందులో సభ్యత్వం తీసుకొని సంఘం ఏర్పాటు చేసుకొని ప్రజలు దొర్లపై నిజాంపై తిరగబడుతున్నారు. దీనిని తట్టుకోలేక నిజాం ప్రభుత్వం బెజారెక్కింది రెచ్చిపోయిన నిజాం పోలీసులు, రజాకార్లు కలిసి జనగామ తాలూకాలోని బైరాన్ పల్లి గ్రామం పై దాడి చేసి అమాయక ప్రజలను వందలాది మందిని తుపాకులతో కాల్చి చంపారు. వలిగొండ మండలం పులిగిల్ల గ్రామం పై దాడి చేసి రైతుల మరణానికి కారకులయ్యారు. అమరవీరుల రక్తం ఏరులై పారింది. కమ్యూనిస్టులు పెద్ద ఎత్తున లక్షలాది ఎకరాలను వెనుకబడిన వారికి దళితులకు పేదలకు భూమి పంపిణీ చేసి గ్రామాలను విముక్తి ప్రకటించారు . సాయుధ పోరాటం తీవ్రతరమైంది . 17సెప్టెంబర్ 1948న కేంద్ర ప్రభుత్వం ముందు నిజాం ప్రభు లొంగిపోయినట్టు ప్రకటించారు. హైదరాబాద్ రాష్ట్రం ఇండియన్ యూనియన్ లో విలీనమైంది. రావి నారాయణరెడ్డి 1952 మొట్టమొదటిసారిగా నిర్వహించిన సాధారణ పార్లమెంట్ ఎన్నికలలో నల్గొండ పార్లమెంటు నుండి పోటీ చేసి నాటి పండిట్ జవహర్లాల్ నెహ్రూ కన్నా ఎక్కువ ఓట్లు పొందిన ఘనత సాధించారు.

తన సొంత గ్రామంలో తన భూములను వెనుకబడిన వారికి దళితులకు పంచిపెట్టారు. దళితుల కోసం విద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. నిస్వార్థ ప్రజా సేవకు గుర్తింపుగా రావి నారాయణరెడ్డి ఆంధ్ర విశ్వవిద్యాలయం కళా ప్రపూర్ణ బిరుదు నుంచి సత్కరించింది. ఆయన మరణాంతరం భారత ప్రభుత్వం పద్మ భూషణ్ అనే ప్రతిష్టాత్మకమైన అవార్డును ప్రధానం చేసి గౌరవించింది. నిరంతరం ప్రజల కోసం పరితపించిన ఓ మహనీయ హృదయం రావి నారాయణరెడ్డి మతకుల తక్కువ వాదులను అవి ఏ రూపంలో ఉన్న తీవ్రంగా వ్యతిరేకించే విప్లవజాల పోరాట యోధులు ప్రజాస్వామ్య విలువల ప్రతినిధి మన రావి నారాయణరెడ్డి కి విప్లవ జోహార్లు.

దేశానికి పట్టుగొమ్మలు పల్లెలు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత



నవ తెలంగాణ -భువనగిరి రూరల్

దేశానికి పల్లెలు పట్టుగొమ్మలని, గ్రామాల సౌభాగ్యమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన 15 గ్రామ పంచాయితీల సర్పంచులను, పంచాయతీ సెక్రటరీలను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్వమంలో ప్రభుత్వ విప్‌మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన గ్రామపంచాయతీల సర్పంచ్ లు, పంచాయతీ సెక్రెటరీలకు అభినందనలు తెలిపారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రతి గ్రామ పంచాయతీ బలోపేతానికి ఆర్థికంగా నిధులు అందిస్తూ ఇచ్చిన లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సర్పంచ్లు, పంచాయతీ సెక్రటరీలు నెరవేరుస్తున్నారని, పట్టుదలతో గ్రామాల అభివృద్ధిని కాంక్షించి పనిచేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి అత్యుత్తమ ప్రతిభ కనబరచి జిల్లాలోని 15 , ఆలేరు మండలం కొలనుపాక, ఆత్మకూరు ఎం. మండలం ఆత్మకూర్ ఎం, నారాయణపూర్ మండలం నారాయణపూర్, పుట్టపాక, రామన్నపేట మండలం సిరిపురం, చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం, తుర్కపల్లి మండలం వాసాలమర్రి, మోత్కూరు మండలం దాచారం, రాజాపేట మండలం రేణికుంట, వలిగొండ మండలం సంగెం, అడ్డగూడూరు మండలం గోవిందాపూర్, భువనగిరి మండలం తుక్కాపూర్, బీబీనగర్ మండలం అన్నెంపట్ల, పోచంపల్లి మండలం జలాల్ పూర్, యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామ పంచాయతీలు ఎంపికైనట్లు తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 అవార్డులకు సంబంధించి 2 వేల లోపు, 2 వేల నుండి 5 వేల లోపు, 5 వేల పైన జనాభాతో మూడు కేటగిరీలలో 15 గ్రామ పంచాయితీలు ఎంపిక చేసినట్టు తెలిపారు.కేంద్రం బృందం కూడా గ్రామాలలో పర్యటించి కార్యక్రమాలను అభినందించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 15 నుండి అక్టోబరు 2 వరకు చేపట్టే కార్యక్రమాలకు సంబంధించిన స్వచ్ఛతా హీ సేవా బోచర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి హెచ్ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపిటిసి సభ్యులు, డిఎల్పీఓలు, మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఎపిఓలు, అధికారులు, పాల్గొన్నారు.

బీజేపీ,బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడదాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

నవతెలంగాణ -వలిగొండ



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో రెండవ రోజు కొనసాగిన ఆ పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో నిరుద్యోగం లేకుండా ఏటా కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన బిజెపి ఉద్యోగాల కల్పనలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఉన్న ఉద్యోగాలను తొలగించే విధంగా ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతుందని విమర్శించారు. మరోకవైపు రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి రెండోసారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో తమ పార్టీ నుండి ఇచ్చినట్టుగా వ్యవహరిస్తుందన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. అర్హులైన పేదలైన ప్రతి దళిత కుటుంబానికి రాజకీయాలతో సంబంధం లేకుండా గ్రామ సభల ద్వారా ఎంపిక జరగాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో రెండు రోజులపాటు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ,పార్టీ కర్తవ్యాలను బోధించారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్యారి రామచందర్, కూర శ్రీనివాస్ ,తుర్కపల్లి సురేందర్ ,మెరుగు వెంకటేశం ,జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, పార్టీ క్లాసులకు ప్రిన్సిపల్ గా వ్యవహరించిన కందడి సత్తిరెడ్డి ,పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి ,బుగ్గ చంద్రమౌళి, మొగిలిపాక గోపాల్ ,కర్లకంటి యాదయ్య, కల్యారి ముత్యాలు, కవిడే సురేష్, దుబ్బ లింగం, వివిధ శాఖల కార్యదర్శులు, ప్రజా సంఘాల మండల నాయకులు దొడ్డి బిక్షపతి, వెల్మకన్నె బాలరాజు, సిర్పంగి శ్రీరాములు, బొడ్డుపల్లి బిక్షపతి, గుండెపురి నరసింహ, వేముల నాగరాజు, దేశపాక రవి, వేముల లక్ష్మయ్య పాల్గొన్నారు .

బహుమతులు ప్రదానం

నవతెలంగాణ - భువనగిరి

గత నెల 28వ తేదీ నుండి భువనగిరి పట్టణంలోని స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన రాజీవ్ క్రికెట్ ట్రోఫీ 2023 జిల్లాస్థాయి ఇంటర్మీడియట్ కళాశాలల టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం బుధవారం పట్టణంలోని సుమంగళీ ఫంక్షన్ హాల్లో జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు మంగ ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బల్మూర్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత క్రీడా ప్రతిభను వెలికి తీయడం కోసంఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. అనంతరం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పంజాల రామాంజనేయులు గౌడ్ ,పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ,మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, కౌన్సిలర్ ఈరపాక నరసింహ, తదాతరులు పాల్గొన్నారు.

18ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కు నమోదు చేయాలి

- అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు నమోదు చేసుకునేలా, క్షేత్రస్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులను సహకారం అందించాలని



జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై కొత్త ఓటరు నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించి ఫారమ్ 6, 7, 8 పైన వీంక్షించారు.ఏమైనా అభ్యంతరాలుంటే తెలుపాలని సూచించారు. రెండవ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం ద్వారా ఈనెల 19 వరకు మార్పులు, చేర్పులు, తొలగింపులకు దరఖాస్తులు స్వీకరించనున్నట్టు తెలిపారు. అక్టోబరు 4 వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్టు పేర్కొన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం), బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీల నాయకులుఎంఎ. ఇక్బాల్, మొరిగాడి. శ్రీశైలం, సంఘీ. నవీన్,సిహెచ్. శ్రీను రెడ్డి, రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ కిస్టు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు ఇవ్వాలి

నవతెలంగాణ - భువనగిరి

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఐద్వాజిల్లా అధ్యక్ష కార్యదర్శులు అవ్వారు రామేశ్వరి ,బట్టుపల్లి అనురాధ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ భాస్కర రావుకు వినతి పత్రం అందజేశారు .ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయాన్నరు. పేదలు కనీసం ఒక పూట కడుపునిండా తినే పరిస్థితి లేదని మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరైన తిండి లేక పోషకాహారం లోపంతో మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు. ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ప్రజలకు 14 రకాల నిత్యావసర సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దోనూరు నిర్మల జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి జిల్లా కమిటీ సభ్యురాలు బత్తుల జయమ్మ పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలో ఉన్న జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలను కేటాయించాలని బి.ఎస్.పి మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎంతోకాలంగా జర్నలిజం వృత్తిని ఉంచుకొని బాధ్యతగా పనిచేస్తున్నారని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అనుసంధాన కర్తలుగా ఉన్నారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలోను కూడా ఎంతో ఉన్నతమైన పాత్రను పోషించారని, జర్నలిస్టుల పాత్ర మరువలేనిదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం జర్నలిస్టులను విస్మరించడం తగదన్నారు. ఉద్యమ సమయంలో, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తొలి నాళ్లల్లో జర్నలిస్టులు అందరూ మనవారేనని, వారికి రాష్ట్రంలో మంచి గౌరవం ఉంటుందని, రాష్ట్ర మొత్తం తిరగడానికి బస్సు పాస్ సౌకర్యం కల్పిస్తామని, దేశం అబ్బుర పోయేలా జర్నలిస్టు కాలనీలను కట్టిస్తామని చెప్పి మాట మరవడం తగదన్నారు. విలేకరులందరికీ ఇల్లు, ఇళ్ల స్థలానికి ఇవ్వాలని, ఈ వృత్తి మీదనే ఇష్టంతో ఎంతోమంది సామాజిక సేవలో భాగంగా ఎలాంటి వేతనాలు లేకుండా ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా నిరంతరం పనిచేస్తూ ఉన్నారన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం, పేదలకు సొంత ఇంటి కల నెరవేరుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం పట్టణకేంద్రంలోని ఆ పార్టీ రాజపేట మండలం సోమారం గ్రామం నుండి బీఆర్ఎస్ నాయకులు బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో సోమారం గ్రామ మాజీ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సోమిరెడ్డి



సిద్ధిరాంరెడ్డి ఉన్నారు. చేరిన వారిలో ఈదునూరి పవన్ కుమార్ రెడ్డి, జొన్న నర్సిరెడ్డి, నాతుల రామచంద్ర రెడ్డి, హీలం రామచంద్ర రెడ్డి, పుప్పాల నర్సింలు, మేడపైన సత్తయ్య, జంగదాస్, బత్తుల ఎల్లయ్య, తమ్మడి శ్రీను, సాయి మల్లయ్య, వెంకటాపురం స్వామి దాస్, ఏనుగుల నర్సిరెడ్డి, పిలుట్ల చంద్రమౌళి, నారెడ్డి మంజుల, సిద్దారెడ్డి, పిలుట్ల శంకరయ్య, జంగ రామచంద్రయ్య, బలనర్సయ్య, పరుశురాములు, భూమయ్య, యాది రెడ్డి, శంకరయ్య ఆనందం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఇంజనరేష్, ఎంపీపీ చీర శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత ఉత్సవ నూతన కమిటీ నియామకం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని వడాయిగూడెం గ్రామం దుర్గామాత ఉత్సవ నూతన కమిటీని బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్నుకున్నారు. సలహాదారులుగా గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , శెట్టి యాదగిరి యాదవ్ (సుప్రీం) , గౌరవ అధ్యక్షులుగా గుండు



ముత్తయ్య గౌడ్ , అధ్యక్షులుగా ముద్దసాని ఉపేందర్ గౌడ్ , ఉపాధ్యక్షులుగా జక్కుల చంద్రయ్య యాదవ్ , కళ్లెం సాగర్ , నోముల భాను యాదవ్ , పబ్బాల చిన్న , మాటూరి శంకర్ , ప్రధాన కార్యదర్శిగా నీల పోశెట్టి గౌడ్ (జెమిని) , సహాయ కార్యదర్శి గుండు రవి గౌడ్ , పతంగి అరవింద్ , నోముల నర్సింహా యాదవ్ , పబ్బాల సంజీవ , చుక్కల రామారావు , కోశాధికారిగా బబ్బురి సురేష్ గౌడ్ (చిన్న) , సహాయ కార్యదర్శులుగా కోల సందీప్ , యాకూబ్ , కోటా సుధాకర్ , ఉత్సవ ప్రచార కార్యదర్శిగా స్వర్గం శివ నేత లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు గుండు ముత్తయ్య గౌడ్ తెలియజేశారు. గతంలో మాదిరిగా పెద్ద ఎత్తున ఉత్సావలు నిర్వహిస్తున్నట్లు నూతన అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత హర్షవర్ధన్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం గ్రామ ప్రాథమిక పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డిని బుధవారం పాఠశాల ఆవరణలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ సుర్వి నర్సింహాగౌడ్ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నర్సింహాగౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని ఇద్దరు ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయిలో అవార్డు సాధించడం ఎంతో సంతోషకరమన్నారు. ఇటుక బట్టీల్లో పనిచేయడానికి వచ్చిన వలస కూలీల పిల్లల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారు విద్యనభ్యసించేట్టు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. పేద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ జంపాల కృష్ణ, ఉపాధ్యాయులు రేగట్టె రాజిరెడ్డి, సుర్వి కీర్తి, బొంగు ప్రియాంక, గ్రామ ప్రజలు కొసనం భాస్కర్‌రెడ్డి, నల్ల అంజయ్య దొనకొండ కృష్ణ, బొంగు యాదయ్య, నల్ల గణేశ్, సుంకెనబోని దాసు, సుక్క సుదర్శన్, సుర్వి స్వామిగౌడ్, ఉడుత నర్సింహ, బాలయ్య, ప్రవీణ్, ఎం.శ్రీశైలం, కిష్టయ్య, పాండు, శ్రీనివాస్, బాతరాజు మారయ్య, పెంటయ్య, సాలమ్మ మహేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి కాంట్రాక్టు కార్మికుల దీక్షకు మద్దతు

నవ తెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు ప్రభుత్వాస్పత్రిలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది , నాలుగు నెలలుగా పేరుకుపోయిన తమ వేతనాలు చెల్లించాలని కోరుతూ చేపట్టిన నిరసన దీక్ష కు బుధవారం సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మామిడాల.బిక్షపతి, కార్యదర్శి బి.కుమార్, జి.నాగరాజు పాల్గొన్నారు.

4

నవతెలంగాణ

నల్లగొండ రీజియన్

గురువారం | సెప్టెంబర్ 14,2023 | www.navatelangana.com

పలు కుటుంబాలకు బీర్ల ఐలయ్య పరామర్శ, ఆర్థిక సాయం

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బీర్ల ఐలయ్య పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. యాదగిరిగుట్ట పట్టణం, యేషబోయిన హరికృష్ణ తండ్రి శ్రీశైలం మృతిచెందగా అతని కుటుంబానికి ఆర్థిక సాయం, గ్యాదపాక దానయ్య(రైల్వే రిటర్డ్ ఎంప్లాయ్) మృతిచెందగా అతనికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం, మాను పాటి నర్సింహరావు మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ, మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష బుధవారం నాటికి 400వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకి మాజీ సర్పంచ్ గుర్రంసిద్ధిరాములు, చల్లూరిచిన్నపోశయ్య , కలకుంట కొమురయ్య, మటూరివెంకటేశం, పీర్లపల్లిస్వామి ,బల్లనరహరి, సామలభాస్కర్, ఎలగందుల శ్రీనివాస్, బల్లబలరాజు కటకంశ్రీనివాస్, గణపురంనర్సింహులు , పోట్టబత్తిని వెంకటేశం, వనంమహేష్, బత్తినిరఘు, పిట్టలసత్యనారాయణ , లెల్లపాటినర్సిరెడ్డి ఆడెపుశ్రీశేలం, మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ ,ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

- మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఈనెల 10 నుండి 17 వరకు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా బుధవారం మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఎర్రజెండా చేతబూని వీరోచిత పోరాటం నడిచిందన్నారు. ఆ పోరాట ఫలితంగా పేదలకు పది లక్షల ఎకరాల భూమి పంచబడిందని తెలిపారు. అనేక గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పాటయ్యాయి అన్నారు. నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు విస్మరించారని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందని ద్రాక్ష లాగా మిగిలి పోతున్నాయన్నారు.ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాలన్నారు. తడకమళ్ళ గ్రామంలో దేవిరెడ్డి లక్ష్మి నరసింహారెడ్డిని నిజం సైన్యం గాజుల మల్కాపురం గుట్ట లో కాల్చి చంపారు.గుండా వెంకటేశ్వర్లుని వీరిని నిజాం సైన్యం గాజుల మల్కాపురం లోనే సైన్యం చంపారు.గట్టికొప్పుల రాంరెడ్డి, అనంత్తుల వెంకయ్య, దేవిరెడ్డి లక్ష్మరెడ్డి, బిరెల్లి మట్టారెడ్డి పోరాడి అమరవీరుయ్యారని వారి పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, గ్రామ ఉప సర్పంచ్ సైదమ్మ, సీపీఐ(ఎం) మండల నాయకులు నాగేష్, వెంకన్న, బాబునాయక్, సోషల్ మీడియా డివిజన్ కోకన్వీనర్ పతాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



12 ఏండ్ల నిరీక్షణ నిమిషంలో పాయే....

- జెఎల్ పరీక్షకు ఆలస్యంగా వచ్చిన 8 మంది అభ్యర్థులు
- పరీక్షకు అనుమతించని కాలేజీ యజమాన్యం
- కాలేజ్ గేటు ముందు అభ్యర్థుల ఆందోళన
- అభ్యర్థులకు న్యాయం జరగాలంటూ ఆవేదన

నవతెలంగాణ- కోదాడరూరల్

ప్రభుత్వ ఉద్యోగం కోసం12 సంవత్సరాల నిరీక్షణ నిమిషం ఆలస్యం తో నే ఆశలు ఆవిరి అయిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని సనా ఇంజనీరింగ్ కళాశాలలో టీఎస్పీఎస్సీ జేఎల్ పరీక్షకు ఆలస్యంగా వచ్చిన ఎనిమిది మంది అభ్యర్థులను కాలేజీ యజమాన్యం, అధికారులు అనుమతించలేదు. దాంతో జెఎల్ అభ్యర్థులు ఎనిమిది మంది కాలేజీ గేటు ముందు ఆందోళనకు దిగారు. 12 సంవత్సరాల నిరీక్షణ ఒక్క నిమిషంలోనే అయిపోయిందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షకు సమయానికి వచ్చాము కానీ గేటు గుండా బీటెక్ విద్యార్థులను పంపిస్తున్నారు. ఆ సమయంలో మేము వెళ్లేసరికి ఒక నిమిషం ఆలస్యం అయినది. కాలేజీ యాజమాన్యం మహిళలనే గౌరవం లేకుండా దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. బీటెక్ పరీక్షలు ఒకవైపు, జేఎల్ పరీక్షలు మరోవైపు, సనా కాలేజీ యాజమాన్యం నిర్వహించగా, జైల్ అభ్యర్థులు తెలియకుండా బీటెక్ పరీక్షల అభ్యర్థుల లైన్లో నిలబడ్డారు. జేఎల్ పరీక్ష గేటు మూసే సమయానికి బీటెక్ అభ్యర్థులు జేఎల్ పరీక్ష మరోపక్క నడుస్తుందని చెప్పగా అప్పటికే జేఎల్ పరీక్ష గేటు మూసేసి ఉన్నాయని అభ్యర్థులు తెలిపారు. యజమాన్యాన్ని బ్రతిమాలిన కనుకరించకపోవడంతో అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులను అధికారులను నిలదీశారు. యాజమాన్యం స్పందించి సమయం అయిపోయిన తర్వాత వస్తే మా బంధువులను కూడా పంపించలేదని తెలిపారు. దీంతో చేసేది ఏమీ లేక అభ్యర్థులు వెనుతిరిగి వెళ్లిపోయారు.

డెంగ్యూ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



డెంగ్యు జ్వరంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవగాహన అవసరమని, ఈ జ్వరం ప్రమాదకరమని, ప్రభుత్వ వైద్యశాలల్లో చికిత్స సదుపాయాలు ఉన్నాయని మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీ 9వ వార్డులో బెల్లి సత్తయ్య గఆధ్వర్యంలో స్థానిక వైద్యాధికారి కిరణ్ కుమార్ పర్యవేక్షణలో బుధవారం నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటి వద్ద చిన్నపాటి గుంటలలో వర్షపు నీరు కూడా నిల్వ లేకుండా చూడాలన్నారు. డెంగ్యు వ్యాధి సోకినవారు ప్రయివేటు ఆస్పత్రులకన్నా ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందాలని అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, నాయకులు జగిని బిక్షంరెడ్డి, దాసరి నర్సింహా, చిత్రగంటి ప్రవీణ్, చింతపెల్లి బిక్షం, కంబంపాటి నర్సింహా, శేఖర్, అగు అశోక్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

15న టెట్ పరీక్ష.. జిల్లాలో 52 కేంద్రాలు

- పకడ్బందీ ఏర్పాట్లు... • నేడు అధికారులు, ఇన్విజిలేటర్లకు శిక్షణ

మిర్యాలగూడ: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఈనెల 15న పకడ్బందీ ఏర్పాట్ల నడుమ నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా పేపర్ -1 కు 52 పరీక్ష కేంద్రాలు పేపర్- 2 కు 49 కేంద్రాలను కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా మిర్యాలగూడ పట్టణంలో పేపర్-1 కు 26 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని మండల విద్యాధికారి మాలోతు బాలాజీ నాయక్ విలేకరులకు తెలిపారు. పేపర్-1 పరీక్ష ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, పేపర్ -2 పరీక్ష మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ఏర్పాటు చేసిన 26 పరీక్ష కేంద్రాలను 5 రూట్లుగా విభజించినట్టు తెలిపారు. ప్రతిరూట్‌కు ఒక రూట్ ఆఫీసర్‌ను నియమించినట్టు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో పర్యవేక్షకులు, డిపార్ట్మెంటల్ అధికారులు, హాల్ సూపర్డెంట్, ఇన్విజిలేటర్లు నియమించారు. పరీక్షలను పకడ్బందీగా ఏర్పాట్ల నడుమ నిర్వహించనున్నట్లు ఎంఈఓ బాలజీ నాయక్ తెలిపారు. వీరందరికీ ఈ నెల 14న జిల్లా విద్యాశాఖధి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో శిక్షణ ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించినట్టు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని ఆయన తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి 45 నిమిషాల ముందే చేరుకోవాలని సూచించారు.

పేదల పక్షాన 16 ఏండ్లకే తుపాకీ పట్టిన...

తెలంగాణ వీరనారి మల్లు స్వరాజ్యం

తలపై రూ.10 వేల రివార్డు.. నిజాంకు చిక్కని చాతుర్యం పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించిన కుటుంబసభ్యులు



నవతెలంగాణ-సూర్యాపేట

తెలుగు రాజకీయాలు, సామాజిక రంగాల్లో మల్లు స్వరాజ్యం అనే పేరు అందరికీ తెలిసిందే. ఉద్యమకారిణిగా, రాజకీయ నాయకురాలిగా, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలిగా అందరికీ సుపరిచితమే. భూస్వామ్య కుటుంబంలో జన్మించిన స్వరాజ్యం.. చిన్న తనంలోనే మాగ్జిం గోర్కీ 'అమ్మ' నవల ప్రేరణతో సామాజిక దురాచారాలపై పిడికిలి బిగించారు. నిజాం పాలనలో దొరలకు, రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తికోసం తెలంగాణ విముక్తి కోసం జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారు. సూర్యాపేట జిల్లాలోని (ఉమ్మడి నల్గొండ జిల్లాలోని)తుంగతుర్తి నియోజకవర్గంలోని కర్విరాల కొత్తగూడెంలో మల్లు స్వరాజ్యం జన్మించారు. 1931లో భూస్వామ్య కుటుంబంలో పుట్టిన ఆమె చదివింది ఐదో తరగతి వరకే. తన సోదరుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డి, భర్త మల్లు వెంకట నర్సింహారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ పోరాట మార్గంలో అలుపెరగని పయనం చేశారు. జమీందారుల కుటుంబంలో పుట్టినప్పటికీ.. భూస్వాములకు వ్యతిరేకంగా ఆమె పోరాటం చేశారు. అప్పటి నిజాం సర్కార్ ఆమె తలపై 10 వేల రివార్డు ప్రకటించినా.. ఎవ్వరికీ చిక్కకుండా తప్పించుకున్నారు.12 ఏండ్లకే పోరుబాట పట్టి ప్రజల మధ్య తిరిగారు. వెట్టిచాకిరీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఆంధ్రా మహాసభ పిలుపు మేరకు ఉద్యమాలు చేశారు. వెట్టిచాకిరీ బాధితులకు బియ్యాన్ని పంపిణీ చేశారు. ఇందులో తన కుటుంబానికి చెందిన భూముల్లోని ధాన్యం కూడా ఉంది.16 ఏండ్లకే భూమి, భుక్తి, విముక్తి కోసం బందూక్ చేతబట్టారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. భూస్వాములు, నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడారు. తన భర్త మల్లు వెంకట నర్సింహా రెడ్డి, సోదరుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డితో తెలంగాణ సాయుధ పోరాటంలో పాలుపంచుకున్నారు.ఆ పోరాటంలో మహిళా కమాండర్‌గా పని చేసిన మల్లు స్వరాజ్యం తలపై నిజాం ప్రభుత్వం అప్పట్లోనే 10 వేల రూపాయల రివార్డు ప్రకటించింది. అయినప్పటికీ ఆమె వారికి చిక్కకుండా తన పోరును కొనసాగించింది. అయితే తనను ప్రజలు గుండెల్లో పెట్టుకుని కాపాడుకున్నారని మల్లు స్వరాజ్యం చెప్పేవారు.కార్మికుల వేతనాల గురించి, రైతు సమస్యలపై మల్లు స్వరాజ్యం రాజీలేని పోరాటం చేశారు. కమ్యూనిస్టు సాయుధ పోరాట పరిధిని విస్తరించి జమీందారుల నుంచి భూమిని లాక్కొని పేదలకు పంపిణీ చేశారు. 1941లో తొలిసారిగా ఆంధ్రమహాసభ పిలుపుతో తన కుటుంబానికి చెందిన భూముల్లోని ధాన్యం నిరుపేద కుటుంబాలకు పంచిపెట్టారామె. ఆనాటి సామాజిక కట్టుబాట్లకు వ్యతిరేకంగా పీడిత ప్రజలకు మద్దతుగా నిలిచే విషయంలో తన తల్లి భీమిరెడ్డి చొక్కమ్మ అండగా నిలబడ్డారు.

పట్టిస్తే నజరానా....

తెలంగాణ సాయుధపోరాటంలో తుపాకీ చేతబట్టిన మల్లు స్వరాజ్యం ఎందరో మహిళలకు ప్రేరణగా నిలిచారు. ప్రజలను కదిలించేలా సభలు, సమావేశాలు నిర్వహించారు. రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా బతుకమ్మ పాటలతో ఉగ్రూతలూగించే ఉపన్యాసాలతో మహిళలను చైతన్యపరచడంలో కీలక పాత్ర పోషించారు. నిజాం పాలనకు, ఫ్యూడల్ దొరతనానికి పక్కలో బల్లెంలా ఉన్న మల్లు స్వరాజ్యం, భీమిరెడ్డి నర్సింహారెడ్డిలపై ఆగ్రహంతో రజాకార్ మూకలు 1947లో మల్లు స్వరాజ్యం ఇంటికి నిప్పంటించారు. ఈ ఘటనలో ఆమె ఇళ్లు పూర్తిగా తగలబడిపోయింది.అదే సమయంలో అజ్ఞాతంలో ఉన్న స్వరాజ్యాన్ని పట్టిస్తే రూ.10వేలు నజరానాను నిజాం ప్రభుత్వం ప్రకటించింది. అప్పటికీ ఆమె వయస్సు 18 ఏండ్లే కావడం గమనార్హం.

పిస్టోల్ గురిపెట్టినా సడలని ధైర్యం..

ప్రస్తుతం మండలకేంద్రంగా ఉన్న నాగారంలో ఆనాటి ఎన్నికల పోలింగ్ సందర్భంగా ప్రత్యర్థి పార్టీ వారు ఓటర్లలో భయాందోళనలు సృష్టిస్తుంటే తను అక్కడికి చేరుకున్నారు. ఆమెతో ఆనాటి అధికార పార్టీకి చెందిన ఓ నేత వాగ్వాదానికి దిగారు. తన పిస్టల్ గురిపెట్టి బెదిరించబోయారు. ఈ హఠాత్పరిణామానికి ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. కానీ ఆమె ఏ మాత్రం భయపడకుండా 'కాల్చుతావా, కాల్చురా' అంటూ ఎదురు నిలిచారు. దీంతో ఆ నేత వెనక్కి తగ్గక తప్పలేదు. సాయుధ పోరాటం విరమణ తర్వాత కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆమెకు దొరలతో పోరాటం తప్పలేదు. పేద రైతులు, కూలీల పక్షాన నల్లగొండ జిల్లాలోని భూస్వామ్య శక్తులు, దొరల రాజకీయాలకు అరాచకాలకు ఎదురొడ్డి నిరంతరం పోరాడాల్సిన పరిస్థితులను మల్లు స్వరాజ్యం ఎదుర్కొన్నారు. పీడిత ప్రజల మీద ఏ ప్రాంతంలో దాడులు దౌర్జన్యాలు జరిగినా, ప్రత్యక్షంగా రంగంలోకి దిగి బాధితుల పక్షాన స్వరాజ్యం నిలబడ్డారు.

నిరంతరం ప్రజల కోసమే..

పదహారేండ్ల ప్రాయంలోనే సాయుధ పోరాట పంథాలో అడుగుపెట్టినప్పట్నుంచి 91ఏళ్ల వయోభారంలోనూ నిరంతరం ఆమె ప్రజల కోసమే పనిచేశారు. పార్టీ సభలు, సమావేశాల్లో వాడీవేడిగా సాగే ఆమె ప్రసంగాలను అందరూ ఆసక్తిగా ఆలకించేవారు. మల్లు స్వరాజ్యం ఆంధ్రప్రదేశ్ శాసనసభకు నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పనిచేశారు. 1978 నుండి 83 వరకు మొదటి దఫా, రెండవ దఫా 1983 నుండి 84 వరకు రెండోసారి ఎమ్మెల్యేగా సీపీఐ(ఎం) తరపున పనిచేశారు. మిర్యాలగూడ పార్లమెంట్‌కు పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన మద్యపాన వ్యతిరేక పోరాటంలో మల్లు స్వరాజ్యం ప్రముఖ పాత్ర పోషించారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకురాలిగా పనిచేశారు. కమ్యూనిస్టు ముఖ్య నాయకురాలిగా మల్లు స్వరాజ్యం ఎదిగారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. 1981లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘానికి ఉపాధ్యక్షురాలిగా మల్లు స్వరాజ్యం పనిచేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన మద్యపాన వ్యతిరేక పోరాటంలో మల్లు స్వరాజ్యం ప్రముఖ పాత్ర పోషించారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకురాలిగా పనిచేశారు. పోరాట విరమ తరువాత మల్లు స్వరాజ్యం శాసనసభ్యురాలిగా కూడా ఎన్నికయ్యారు. 1978 నుంచి 84 వరకు తుంగతుర్తి నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. నల్గొండకు చెందిన ప్రముఖ సాహితీవేత్త తెలంగాణ యోధుడు భీంరెడ్డి నర్సింహారెడ్డితో కలిసి 'చైతన్యమానవి' అనే పత్రికలో పనిచేశారు.

వామపక్ష భావాలతో, స్త్రీల ఆధ్వర్యంలో మొదలైన పత్రిక చైతన్య మానవి సంపాదక వర్గంలో మల్లు స్వరాజ్యం కూడా ఒకరు. నా గొంతే తుపాకీ పేరుతో ఆత్మకథను కూడా రాశారు.మల్లు స్వరాజ్యంకు కుమార్తె,ఇద్దరు కుమారులు ఉన్నారు.కుమార్తె పాదూరి కరుణకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు. పెద్ద కుమారుడు మల్లు గౌతమ్‌రెడ్డికి కుమారుడు, కూతురు వున్నారు. ఈయన సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా కమిటీ సభ్యునిగా పని చేస్తున్నారు. ఇక చిన్న కుమారుడైన మల్లు నాగార్జున్‌రెడ్డికి ఇద్దరు కుమారులు వున్నారు. ఈయన పార్టీకి సూర్యాపేట జిల్లా కార్యదర్శి గా పని చేస్తున్నారు.నాగార్జున రెడ్డి భార్య మల్లు లక్ష్మి గతంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నల్గొండ ఎంపీగా పోటీ చేశారు.ఐద్వా రాష్ట్ర కార్యదర్శిగా,పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా ఆమె పని చేస్తున్నారు.కాగా స్వరాజ్యం భర్త మల్లు వెంకటనర్సింహారెడ్డి అనారోగ్యంతోనే 2004, డిసెంబర్ 25న మృతి చెందారు.కాగా గతేడాది మార్చి 2న తీవ్ర అస్వస్థతకు గురైన మల్లు స్వరాజ్యంను హైదరాబాద్‌లోని కేర్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆమె వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నా 'లాల్ సలామ్' అంటూ పిడికిలి బిగించారు.అనంతరం అదే నెల 19 న కామ్రేడ్ మల్లు స్వరాజ్యం కన్నుమూశారు.కాగా ఆమె పార్థివ దేహాన్ని కుటుంబసభ్యులు నల్లగొండలోని మెడికల్ కళాశాలకు అప్పగించారు. ఆమె వీర పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని పలువురు కోరుతున్నారు.

విద్యార్థులకు విద్యతో పాటు రక్షణకు ప్రత్యేక కృషి చేయాలి



- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

విద్యార్థుల విద్యాభ్యున్నతికి , రక్షణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని తన చాంబర్ లో సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాల్లోని విద్యార్థులకు గుణాత్మకమైన విద్యాబోధనతో పాటు పూర్తి రక్షణ కల్పించాలని సూచించారు. పిల్లల హాజరు శాతం పెంపుతో పాటు మెరుగైన విద్యానందించి ఉత్తీర్ణత శాతం పెరిగేలా ప్రత్యేక కృషి చేయాలని ఆదేశించారు. వసతి గృహాల్లో అవసరమున్న చోట మరుగుదొడ్ల నిర్మాణానికి అంచనా వేసి ప్రతిపాదనలు అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. పిల్లలకు విద్యాబుద్ధులతో పాటు క్రీడా, కల్చరల్ కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొనేలా ప్రత్యేక తర్ఫీదు అందించాలని అన్నారు. కస్తూరిబా పాఠశాలల్లో పిల్లల క్రీడాభివృద్ధి చెందేలా స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయాలని సూచించారు. రెసిడెన్సిల్ కళాశాలలో ఒక ప్రభుత్వ అధికారిని ఆత్మీయుడుగా నియమించి మెరుగైన సేవలతో పాటు అన్ని కార్యక్రమాలు పర్యవేక్షించాలని అలాగే సంక్షేమ వసతి గృహాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తేవాలని సూచించారు . కారుణ్య నియామకాలపై సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అధికారులతో సిబ్బంది వివరాలతో పాటు పని తీరు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో సంక్షేమ అధికారులు శంకర్, ఇస్తేర్, శిరీష దయానంద రాణి, జ్యోతి పద్మ డి.ఏ.ఓ అశోక్, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టి మాటలతో మోసం చేసిన పార్టీలను ఓడిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధచెందుతుందన్నారు. పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధి స్వరాష్ట్రంలో జరిగిందన్నారు. ఏ రాష్ట్రాల్లో అమలు లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి పేద ప్రజల పక్షాన నిలిచారన్నారు. పోచంపల్లి చేనేత వస్త్రాలు ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచాయన్నారు. చేనేత మిత్ర చేనేత భీమా లాంటి నేతన్నలకు నెలకు 3000 రూపాయల చొప్పున తమ ఖాతాలో నేరుగా పడేటట్లు అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చామన్నారు. చేనేత సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు పోచంపల్లి చేనేత వస్త్రాలపై భారత దేశ మ్యాపును పోల్చడం నేతన్న కళ నైపుణ్యంతో గొప్పదని కొనియాడారు. పోచంపల్లి మరింత అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. పోచంపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి మండలానికి కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గ్రామాలు ఎంతో అభివృద్ధి నోచుకున్నాయన్నారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పైళ్ళ శేఖర్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపిస్తామని ప్రజలు తెలిపారు. అనంతరం పెద్దగూడెం గ్రామంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అన్న మాడుగుల యాదిరెడ్డి మృతిచెందగా అంతక్రియలకు మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై భౌతికకాయానికి పార్థవదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు .కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కోట పుష్పలత, వైస్ ఎంపీపీ పాక వెంకటేశం ,మున్సిపల్ చైర్ పర్సన్ మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, సింగల్ విండో చైర్మెన్ కందాల భూపాల్ రెడ్డి , రావుల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యత

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

మైనార్టీ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో రూ.14.22లక్షలతో చేపడుతున్న ముస్లిం, మైనార్టీల ఖబరస్థాన్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడంతో పాటు మైనార్టీల సంక్షేమంలోనూ తెలంగాణ యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నర్సింహ, వైస్ చైర్మెన్ రహత్ అలీ, కమిషనర్ వెంకటయ్య, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, కౌన్సిలర్లు పొన్నబోయిన సైదులు, మహమ్మద్ రైస్, ముడవత్ జయప్రకాష్ నారాయణ, పల్లెపు అశోక్, తౌఫిక్ ఖాద్రీ, ఇలియస్, చిత్రం ప్రదీప్, బొడ్డుపల్లి కృష్ణ,బురన్, బాబా, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామ పంచాయతీగా నారాయణపురం

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం
స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 పథకంలోజిల్లా స్థాయిలో నారాయణపురం గ్రామం ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైంది. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ వినాయక కృష్ణారెడ్డి ప్రభుత్వ దీపు గొంగిడి సునీత చేతుల మీద సర్పంచ్ ఎస్. శ్రీహరి సన్మాన పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడారు. ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక కాబడినందుకు సహకరించిన గ్రామ ప్రజలకు,పాలకవర్గ సభ్యులకు,మండల స్థాయి అధికారులకు,పారిశుధ్య కార్మికులకు, సిబ్బందికి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

అధ్యాపకురాలు పులి రమాదేవికి డాక్టరేట్

నవతెలంగాణ- రామన్నపేట
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర శాఖాధ్యక్షురాలుగా పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పులి రమాదేవికి ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాద్ డాక్టరేట్ ను ఇటీవల ప్రకటించింది. రమాదేవి ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో పనిచేసే మహిళల ఆర్థిక అక్షరాస్యతాధ్యయనం - హైదరాబాదు జిల్లా అనే అంశం మీద ఆచార్య ఎం.సులోచన పర్యవేక్షణలో పిహెడి సిద్ధాంత గ్రంథాన్ని రూపొందించి సమర్పించారు. పాలనాపరంగా వివిధ కమిటీలకు కన్వీనర్ గా బహుముఖ సేవలందిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న రమాదేవి డాక్టరేట్ పట్టా పొందడం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటకు ఎంతో గర్వకారణమని కళాశాల ప్రధానాచార్యులు వి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తమ సహాధ్యాపకురాలు డాక్టరేట్ సాధించడం ఎంతో ఆనందదాయకమని పూర్వ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య, పరిపాలనాధికారి మంజర్ జాఫ్రి, అధ్యాపక బృందం, కార్యాలయ సిబ్బంది, పూర్వ విద్యార్థుల సంఘం, తల్లిదండ్రుల కమిటీ, విద్యార్థినీవిద్యార్థులు డాక్టరేట్ సాధించిన రమాదేవిని అభినందించారు.

మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపుదాం.. దేశాన్ని కాపాడుకుందాం

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ -భువనగిరి రూరల్



కేంద్రంలోని మతోన్మాద బీజేపీ మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి దేశాన్ని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. బుధవారం భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలోని ఫంక్షన్ హాల్లో ఆ పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం తొమ్మిదేండ్ల పాలనలో ప్రజల బతుకులు చిన్న భిన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. డీజిల్ ,పెట్రోలు ,గ్యాస్ ధరలు పెంచడంతో అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు కొని తినే పరిస్థితిలో లేరన్నారు. మరోవైపు దేశంలోని అడవులను, భూములను, విద్యుత్తు ప్రాజెక్టులను, గనులను, లాభాలు వస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అక్రమంగా కట్టబెడుతున్నారని విమర్శించారు. దేశంలో మత ఉన్మాదాన్ని పెంచి పోషిస్తూ ప్రజల మధ్యన కులాల పేరుతో మతాల పేరుతో కొట్లాటలను సృష్టిస్తూ ప్రజల మధ్యన ఉన్న ఐక్యతను దెబ్బతీస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా మోడీ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తున్న వారిపై, మేధావులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు కొనసాగిస్తున్నారన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చి మనువాద సిద్ధాంతాన్ని తెచ్చి సనాతన పద్ధతులను మళ్లీ తీసుకురావాలని కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని , ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికలలో అనేక వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఎన్నికల కోసం ఈ మధ్యకాలంలో తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు వారి సొంత కార్యకర్తల పథకాలుగా అమలు చేస్తున్నారని విమర్శించారు. తొమ్మిదేండ్ల పాలనలో ఒక్క పేదోడికి కూడా ఇంటి నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఎక్కడ ఇంటి స్థలాలు పంచలేదని ఈ మధ్యకాలంలో గృహలక్ష్మి పేరుతో దరఖాస్తులు తీసుకొని కొందరికి ఇల్లు ఇస్తామనడం సబవు కాదన్నారు. ఇండ్లు లేని పేదలందరికీ గృహలక్ష్మి పథకం కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్లాసుల ప్రారంభం సందర్భంగా జెండాను సీనియర్ నాయకులు మండల కమిటీ సభ్యులు రాసాల వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి, క్లాసుల ప్రిన్సిపాల్ దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్, పల్లెర్ల అంజయ్య, అన్నంపట్ల కృష్ణ, కొండా అశోక్, కొండమడుగు నాగమణి , బస్వాపురం శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య అనాజిపురం ఎంపిటిసి గునుగుంట్ల కల్పన, సర్పంచ్ ఎదునూరి ప్రేమలత, పార్టీ మండల కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, గునుగుంట్ల శ్రీనివాస్, అబ్దుల్లాపురం వెంకటేష్, జిట్టా అంజిరెడ్డి, కొండాపురం యాదగిరి, ఎల్లంల వెంకటేష్, మోట ఎల్లయ్య, బస్వాపురం నాయకులు మధ్యపురం బాల్ నరసింహ, ఉడుత విష్ణు, ఉడుత వెంకటేష్, మచ్చ భాస్కర్, కస్తూరి రమేష్, ముదిగొండ భాస్కర్,నరాల వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోచంపల్లి చేనేత టైఅండ్‌డై ఇక్కత్ వస్త్రాల డిజైన్లు అద్భుతం

- ప్రతిభ కు ప్రోత్సహం అందించిన మంత్రి జగదీశ్ రెడ్డి
- గంట కు పైగా కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డ్ గ్రహీత బాలయ్య ఇంట్లో గడిపిన మంత్రి

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి



పోచంపల్లి చేనేత టైఅండ్‌డై ఇక్కత్ వస్త్రాల డిజైన్లు అద్భుతం అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిండ్డి అన్నారు. బుధవారం పోచంపల్లి చేనేత గృహాలను పరిశీలించారు. ఇంటినే రీసెర్చ్ సెంటర్‌గా మార్చుకుని తెలంగాణ చేనేత ప్రతిభ ను ప్రపంచ దేశాలకు చాటి చెబుతున్న యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి కి చెందిన ఆచార్య లక్ష్మణ్ బాపూజీ అవార్డ్ గ్రహీత లు భోగబాలయ్య- సరస్వతి ల ఇంటికి కి అనుకోని అతిథిలా వెళ్లిన మంత్రి ,బాలయ్య కుటుంబ సభ్యులను ఆశ్చర్య పరిచారు. భువనవగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తో కలిసి గంట కు పైగా చేనేత కళాకారుడు బాలయ్య ఇంట్లో గడిపిన మంత్రి 10 వేల రంగులు వచ్చేలా తయారు చేసిన చీరను పరిశీలించారు. బోగ బాలయ్య రూపొందించిన 10వేల రంగుల భారత దేశం పటంతో కూడిన డబుల్ ఇక్కత్ వస్త్రాన్ని డిజైన్లను చూసి ప్రశంసించారు. చేనేత రంగానికి ప్రపంచ నలువైపులా పేరు తేవడానికి ఇంటినే ప్రయోగశాల గా మార్చుకుని పోచంపల్లి టై అండ్ డై ఇక్కత్ హ్యాండ్లూమ్ డిజైన్, రీసెర్చ్ డెవలప్ మెంట్ అండ్ ప్రొడక్షన్ సెంటర్ నిర్వహిస్తున్న బాలయ్య- సరస్వతి దంపతులకు ప్రోత్సహం అందించేందుకు సత్వరమే వారికి అన్ని వసతులతో కూడిన షెడ్ ను మంజూరు చేశారు. దీంతో బాలయ్య దంపతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఇక్కత్ వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా పోచంపల్లి కి పేరురావడం వెనుక చేనేత కార్మికుల కృషి ఎంతగానో ఉందని కొనియాడారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఇక్కత్ వస్త్రాలకు మంచి డిమాండ్ ఉందన్నారు.ఆధునిక ఫ్యాషన్ రంగంలో చేనేత నిలబడాలంటే కొత్త డిజైన్లు వేస్తే కానీ అవకాశాలను అందిపుచ్చుకోలేమని, చేనేత అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఇక్కత్ అని పిలువబడే పోచంపల్లి చీరలకు ఉన్న డిమాండ్ మరే చీరలకు లేదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. చేనేత కార్మికులకోసం ఇప్పటికే ఎన్నో పథకాలు తీసుకువచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం మరింత అండగా ఉండేందుకు కొత్తగా తెలంగాణ చేనేత మగ్గం పథకం తెచ్చిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోదుర్భర పరిస్థితుల్లో ఉన్న నేతన్న కుటుంబాల్లో తెలంగాణ సర్కారు ఎన్నో పథకాలు అమలు చేస్తూ వెలుగులు నింపుతున్నది. నేత కార్మికుల సంక్షేమ కోసం నిరంతరం తపిస్తున్న మహానుభావుడు సీఎం కేసీఆర్ అన్నారు. గంట మగ్గాల స్థానంలో ఫ్రేమ్ మగ్గాలు,కార్మికులకు ప్రతినెలా బ్యాంకు ఖాతాల్లో రూ. 3వేల జమ, ఏటా రూ. 25వేల వరకు వైద్య సేవలు,హ్యాండ్లూమ్ పార్కుతో వేలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నాను.



పోరాట ఫలితమే వెట్టి చాకిరి రద్దు

- మిర్యాలగూడలో ఫొటో ప్రదర్శన

నవతెలంగాణ-మిర్యాలగూడ
భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం వెట్టి చాకిరి నిర్మూలన కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట మని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు సుబ్బారావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ సీడీ. రవికుమార్ అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో అమరవీరుల స్థూపం వద్ద ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట చరిత్ర ఫోటో ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. ఆనాటి పోరాట ఫలితమే నేడు వేట్టి చాకిరీ రద్దు అయిందని చెప్పారు. దున్నే వాడికి భూమి ఇవ్వాలని నినాదంతో మహోత్తర పోరాటం సాగించారని గుర్తు చేశారు.4500 మంది ఈ పోరాటంలో ప్రాణ త్యాగాలు చేశారని నాటి పోరాటాన్ని నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిజం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం సాగిందని, అది కమ్యూనిస్టుల ఆధ్వర్యంలోనే సాగిందని చెప్పారు. భావితరాలకు పోరాట ఉద్యమాన్ని వివరించి చైతన్య పరచవలసిన అవసరం ఉందన్నారు. ఇలాంటి ఫోటో ప్రదర్శన వల్ల నాటి పోరాట స్మృతులు గుర్తుకొస్తున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ ఫోటో ప్రదర్శనను తిలకించి చైతన్యవంతులు కావాలన్నారు. ఈనెల 17 వరకు ఈ ఫోటో ప్రదర్శన సాగుతుందని పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు రవి నాయక్,సీపీఐ(ఎం) జిల్లా నాయకులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, తిరుపతి రామ్మూర్తి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి సయ్యద్, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు నాగమణి, ఐద్వా రాష్ట్ర నాయకులు గాదె పద్మ, గోవర్ధన, ఊర్మిల, దేశిరం నాయక్, వాడపల్లి రమేష్, మాధవ రెడ్డి, లక్ష్మీనారాయణ, యాదయ్య, ఎంఎస్ రెడ్డి,పతని శ్రీను, యాదగిరి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

- జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రణాళికాబద్ధంగా సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్‌లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ చైర్మెన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయాలని ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో యూరియా కొరత ఉన్నందున దాని కొరత లేకుండా చూడాలని తెలిపారు. విద్యుత్ ట్రాన్స్కో విషయంలో వ్యవసాయ భూములలో వైర్లు సరిచేయాలని అవసరమైతే కొత్త పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య రంగంలో డాక్టర్లు విధిగా అందుబాటులో ఉండాలన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా మహిళలకు క్యాన్సర్, థైరాయిడ్, మొదలగు పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నందున ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ఎక్కువ సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనేటట్లు అవగాహన కలిగించాలన్నారు. కొన్ని ప్రాంతాలలో రోడ్ల మరమ్మత్తులు చేయాల్సి ఉన్నందున అవి వెంటనే చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు నీటి సమస్య లేకుండా చూడాలని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. గొర్రెల పంపిణీకి చాలా మంది ఎదురుచూస్తున్నందున వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. విద్యాశాఖకు సంబంధించి ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని డీఈఓను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎంఈఓలు ప్రత్యేక దృష్టి సారించి పిల్లలకు విద్యా బోధన చేయాలని తెలిపారు. పరిశ్రమల శాఖ నుండి ఇచ్చే సబ్సిడీలను తొందరగా వచ్చే విధంగా చూడాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగు, మొదలగు పెన్షన్ దారులకు వారిలో అర్హులైన వారిని గుర్తించి నూతన పెన్షన్ మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వ్యవసాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్‌ను సాగు చేయాలని తెలిపారు. అంతేగాక మన జిల్లాలో బత్తాయి, మిర్చికి అత్యధిక ప్రాధాన్యత ఉన్నందున ఆ పంటలపై దృష్టి సారించాలని, అందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ స్ట్రైక్‌లో ఉన్నందున అంగన్వాడి, మాత శిశు సేవలు నిలిచిపోకుండా డీఆర్డీఏ, మెప్మా డీఎమ్ హెచ్‌ఓ, పంచాయతీ సెక్రటరీల చేత తాత్కాలిక సిబ్బందిని కేటాయించి అంగన్వాడి కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గురుకుల పాఠశాలలో చేరిన విద్యార్థులు అకారణంగా విద్యను అభ్యసించకుండా, అనివార్య కారణాలవల్ల గురుకుల పాఠశాలలలో ఖాళీగా ఉన్న సీట్లను ఇతర వారితో ఎవరి అనుమతి లేకుండా చేర్చుకుంటున్నారని ప్రజా ప్రతినిధులుగా సమావేశం దృష్టికి తెచ్చినందున, ఇక నుండి తన అనుమతి లేనిది ఆయా సీట్లను భర్తీ చేయవద్దని కలెక్టర్ ఆర్ సి ఓ లను ఆదేశించారు. అదేవిధంగా సాధారణ ఎన్నికలు సమీపిస్తున్నందున ఓటర్ల జాబితాలో ఓటర్ పేరు చెక్ చేసుకోవాలని ఆయన సూచించారు. డూప్లికేట్ ఓట్లు, రెండు ఓట్లు ఉన్నచోట తొలగిస్తున్నారని, ఏదైనా కారణం చేత తొలగిపోయిన జాబితాలో ఉన్నట్లయితే తిరిగి మళ్ళీ వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఇందుకోసం ఆన్లైన్లో లేదా బిఎల్‌ఓ ల వద్ద ఓటర్ లిస్టులో చెక్ చేసుకోవాలన్నారు. అదే విధంగా అందరూ విధిగా ఓటర్ ఐడిని పొందాలని ఆయన కోరారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు అంతా ప్రజలకు అవగాహన కలిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వ్యవసాయం, విద్యుత్, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, మిషన్ భగీరథ, రోడ్లు, భవనాల శాఖ, నీటిపారుదల శాఖ, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ, విద్యాశాఖ, గురుకుల పాఠశాలలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఉద్యానవన శాఖ, మార్కెటింగ్, పౌరసరఫరాలు, అటవీ శాఖ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు, ఆర్టీసీ, పరిశ్రమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి, చేనేత, జౌళి శాఖ, జిల్లా పంచాయతీ శాఖ, దేవాదాయ శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఎక్సైజ్, తదితర శాఖలపై పలు అంశాలు చర్చకు వచ్చాయి. దీనిపై ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలకు జిల్లా అధికారులు వివరణలు ఇచ్చారు.

4,838 పనులకు ఆమోదం... ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డు..

జిల్లా పరిషత్ కార్యాలయ నిర్వహణలో భాగంగా సాధారణ నిధుల నుండి 16 శాతం ఖర్చు, జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 33 పనులకు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2022-23, 2023-24 సంవత్సరములకు సంబంధించి 31 మండలాలలో 4,838 పనులకు గాను 173 కోట్ల 48 లక్షల 31 వేల 990 రూపాయలకు చైర్మెన్ తీర్మానాలు ప్రవేశ పెట్టగా గౌరవ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023లో భాగంగా ఉత్తమ గ్రామపంచాయతీలుగా నిలిచిన శ్రీనివాస్ నగర్, సింగరాజుపల్లి, జక్కల వారి గూడెం, రాజా గట్టు, తమ్మడపల్లి, వట్టిపల్లి, ఉరుమడ్ల, వాడపల్లి, అప్పాజీపేట, పోచంపల్లి, మునుగోడు, నిడమనూరు, ఏడిపల్లి, కేతపల్లి, నాంపల్లి మొత్తం 15 గ్రామాలకు చెందిన సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో, ఎంపీవోలను శాలువా, మెమెంటో, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు.
అదే విధంగా స్వచ్ఛత ఈ-సేవలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మెన్, శాసనసభ్యులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశం చివరలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ అధ్యాపకులుగా ఇటీవల అవార్డులు పొందిన జిల్లా పరిషత్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు నల్లగొండ పాతబస్తీ పాఠశాలకు చెందిన నరసింహారెడ్డి, తిప్పర్తి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన అరుణ శ్రీ లను శాలువా మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.
ఈ సమావేశంలో నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ఇరిగి పెద్దులు, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చేది మేమే

- మంత్రి కేటీఆర్ ఓ బచ్చా..
- కాంగ్రెస్ పార్టీలో ఇక చేరికలు ఉండవు
- రేపటినుండి నల్లగొండలో ప్రచారం ప్రారంభం
- భువనగిరి ఎంపీ కోమంటిరెడ్డి వెంకటరెడ్డి


నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ 70 నుండి 80 అసెంబ్లీ సీట్లు గెలుస్తుంది.. అధికారంలోకి వచ్చేది మేమే మంత్రి కేటీఆర్ ఓ బచ్చా..ఐటీ మంత్రి కాదు ఓ విదేశాంగ మంత్రిగా వ్యవహరిస్తుండని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్‌లో గల ఎంఎస్ఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెలకు 15 రోజులు విదేశాల్లో ఉండే కేటీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరం ఏం తెలుస్తుంది. రాష్ట్ర ఉద్యమంలో కాంగ్రెస్ పాత్ర లేదంటావా కేటీఆర్, నీకు ఎంత బలుపు అన్నారు. సోనియాగాంధీ దయవల్లే తెలంగాణ ఏర్పడింది. బానిసత్వ పార్టీ బిఆర్ఎస్ పార్టీనే, కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పార్టీ బీఆర్ఎస్‌లో తండ్రి కొడుకులకు సఖ్యత లేదన్నారు. ఇక ప్రభుత్వంలోకి ఎలా వస్తారో చెప్పాలన్నారు.నల్లగొండ జిల్లా ఎస్ఎల్బీసి సొరంగ మార్గం ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు.
మంత్రి జగదీశ్‌రెడ్డి పవర్ లేని ఓ పవర్ మంత్రి, అతని గురించి మాట్లాడే అవసరం లేదన్నారు. కొడుకుకు టికెట్ రాక సుఖేందర్‌రెడ్డికి మైండ్ పోయిందని, తనను తిడితే ఏమొస్తుంది. కేసీఆర్‌తో తేల్చుకోవాలని పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు లేవు.మాకు ఇప్పటికే లీడర్ల సంఖ్య ఎక్కువగా ఉన్నది, కొత్తవారికి అవకాశం లేదు.
సూర్యాపేట ఒట్టే జానయ్యపై పెట్టిన అక్రమ కేసులు మంత్రి జగదీశ్‌రెడ్డికి జానయ్య తల్లి పెట్టిన చురకలను గుర్తు చేసుకుని నీరు లేని బావిలో దూకి సావాలని దుయ్యబట్టారు. ప్రభుత్వ పథకాలలో స్థానిక లీడర్లకు ఇవ్వటం కమిషన్ల దందాపై హైకోర్టుకు వెళతా నని తెలిపారు. ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తామని పేర్కొంటున్నట్టు తెలిపారు. 17న జరిగే సోనియా గాంధీ విజయభేరి సభకు జన సమీకరణకు చేస్తున్నానని సభకు ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

దామన్నకు కలిసొచ్చేనా.!

- 71 లోకి అడుగుపెట్టిన ఆర్డీఆర్
- తనదే టిక్కెట్... గెలుపు తనేదే అంటూ ఆత్మవిశ్వాసం



నవ తెలంగాణ-సూర్యాపేట
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు పర్యాయాలు ఓటమి చెందిన మాజీమంత్రి,టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఒక్కసారైనా అసెంబ్లీ లో అధ్యక్షా... అనాలనే లక్ష్యం తో ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఎలాగైనా సరే ఈసారి జరిగే ఎన్నికల్లో టిక్కెట్ పొంది తన రాజకీయ అనుభవంతో ఎమ్మెల్యే గా గెలిచేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆయన మౌనంగా అంతర్గతంగా విజయం కోసం వర్క్ చేస్తున్నట్లు సమాచారం.ప్రధానంగా ఐదుసార్లు శాసనసభ్యుడిగా రెండుసార్లు మంత్రిగా పని చేసిన దామోదర్ రెడ్డి మూడుసార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందారు.దామన్న గుండె "అర్వపల్లి గుట్టంతా" అని పాత తరం కాంగ్రెస్ నాయకులూ అంటుండే వారు. ఇది గాక శ్రీరాంసాగర్ కోసం రక్త తర్పణం చేసి, వై ఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో శ్రీరాంసాగర్ కాలువలు పూర్తి చేయించి నీళ్లు పారించారు. ఎన్నో ఒడిదుడుకులు ఎన్నో పోరాటాలు, ఎన్నో కష్ట నష్టాలు పడి తుంగతుర్తి ని కాంగ్రెస్ కు కంచుకోటగా మార్చిన చరిత్ర దామన్నది....దామోదర్ రెడ్డి వరంగల్ లో డిగ్రీ చదువుకున్న రోజుల్లోనే యువజన కాంగ్రెస్ లో అనేక ఉద్యమాలు చేసి జైలుకెళ్లినా సందర్భాలు ఉన్నాయి. వీరి సోదరీమణి ని ఎర్రపహడ్ కు చెందిన జెన్నారెడ్డి శ్యామసుందర్ రెడ్డి కి ఇచ్చి వివాహం చేయటం వలన రాంరెడ్డి ,జెన్నారెడ్డి ల కుటుంబాలకు బంధుత్వాలు ఏర్పడ్డాయి.దామన్న కూడా తుంగతుర్తి వాస్తవ్యురాలిని వివాహం చేసుకోవటం జరిగింది. 1985 ఎన్నికల్లో తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా రాంరెడ్డి దామోదర్ రెడ్డి ని అధిష్టానం ప్రకటించింది. అప్పుడు ఆయన విజయం సాధించి ఎమ్మెల్యే గా తొలిసారి గెలుపొందారు.అనంతరం 1989 ఎన్నికలో కూడా ఆయనే విజయం సాధించడంతో ఇక నియోజవర్గంలో కాంగ్రెస్ కు ఆధిపత్యం ఏర్పడింది. అప్పుడు మంత్రి పదవి వరించింది. ఈ క్రమంలో 1994 లో వచ్చిన ఎన్నికల్లో కోట్ల విజయభాస్కర్ రెడ్డి దామోదర్ రెడ్డి ని వై.యస్ వర్గం అంటూ టికెట్ నిరాకరించారు. అప్పుడు ప్రజల అభీష్టం మేరకు దామోదర్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా ప్రజా కాంగ్రెస్ అని పేరు పెట్టుకొని బరిలోకి దిగి నిచ్చెన గుర్తు పై విజయం సాధించారు.కోట్ల విజయభాస్కర్ రెడ్డి పుణ్యమా అని రాష్ట్రంలో 23 సీట్లు మాత్రమే వచ్చిన విషయం తెలిసిందే. కానీ కాంగ్రెస్ కు ప్రతిపక్ష హెూదా కూడా రాలేదు. నల్గొండ జిల్లాలో ఆనాడు ఒక్క సీటు కూడా కాంగ్రెస్ కు రాలేదు. జానారెడ్డి కూడా ఓడిపోయాడు. ఆ సమయంలో స్వతంత్ర అభ్యర్థిగా దామన్న మాత్రమే గెలిచాడు. ఎన్ టి రామారావు ముఖ్యమంత్రి అయ్యారు. అప్పుడు దామన్న ను స్వయంగా టీ డి పీ లోకి ఆహ్వానించినా కానీ దామోదర్ రెడ్డి వెళ్లలేదు. అప్పటి ప్రధాని పీవి నరసింహారావు పిలుపుమేరకు కాంగ్రెస్ లోనే కొనసాగారు.ఈ క్రమంలో ఆ రోజుల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో శాసిస్తున్న సర్దార్ చకిలం శ్రీనివాసరావు, కింగ్ మేకర్ ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి లను "ఢీ" కొని దామోదర్ రెడ్డి "టైగర్" గా తన సత్తా చాటే వారు.కాగా 1999 లో ఎన్నికల సమయంలో దామన్న సతీమణికి అనారోగ్య కారణాలతో అమెరికా కు వెళ్లాల్సి వచ్చింది. ఆ ఎన్నికలలో ఓడిపోవటం, సతీమణి చనిపోవటం జరిగిపోయాయి.అయినా నియోజకవర్గాన్ని వీడలేదు.2004 లో ఎన్నికలు రాగా దామన్న విజయ దుంధిబి మోగించి వై.ఎస్ మంత్రి వర్గంలో మంత్రి అయ్యారు. 2009 ఎన్నికలలో దామన్న నియోజకవర్గ పునర్విభజనలో సూర్యాపేటకు రావడం జరిగింది.అప్పుడు కూడా విజయం సాధించారు.ఈ నేపథ్యంలోనే తుంగతుర్తి కి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికి సూర్యాపేట ను కేంద్రంగా చేసుకుని జిల్లా రాజకీయాలను ఆయన శాసించేవారు. అనంతరం 2014, 2018 లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థి గుంట కండ్ల జగదీశ్వరెడ్డి చేతిలో ఓటమి చెందిన విషయం తెలిసిందే. కాగా 2018 లో జరిగిన ఎన్నికల సమయంలో దామోదర్ రెడ్డి పాలేరు నియోజకవర్గానికి వెళున్నారనే ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. తిరిగి ఇటీవలే దామోదర్ రెడ్డి పార్టీ మారుతున్నారని షోషల్ మీడియా లో వైరల్ అయిన విషయం తెలిసిందే.
కాగా దామోదర్ రెడ్డి కి అలాంటి ఆలోచన లేదని గిట్టనివారు ఇలాంటి పుకార్లను సృష్టిస్తున్నారని దామన్న వర్గీయులు తీవ్రంగా ఖండించారు.అదేవిధంగా కోదాడ నుండి పోటీ చేస్తారనే అసత్య ప్రచారాలను మానుకోకపోతే తగిన గుణపాఠం చెప్పక తప్పదని వారు హెచ్చరిస్తు వచ్చారు. దామోదర్ రెడ్డి రాజకీయ చరిత్ర అంతా కూడా తుంగతుర్తి, సూర్యాపేట నియోజక వర్గాల్లోనే కొనసాగిందని వీటిని వీడి ఆయన ఎటు వెళ్లారని దామన్న వర్గీయులు బలంగా వాదిస్తున్నారు. ప్రధానంగా దామోదర్ రెడ్డి కూడా మొదటి నుండి తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలను రెండు కండ్లు గా భావిస్తూ రాజకీయాలు చేస్తూ వచ్చారు. ఇది కాక రెండు చోట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలతో కూడా అనుబంధం కొనసాగించారు.గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో చావు నోట్లోకి వెళ్లి వచ్చిన దామన్న 2023 అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయడానికె ప్రజల ఆశీర్వాదంతో మృత్యుంజయుడు గా ప్రమాదం నుండి బయటపడ్డారని ఆయన అభిమానులు ఆనాడు పేర్కొన్న విషయం తెల్సిందే.ఇక ప్రస్తుతం మోకాళ్ల ఆపరేషన్ తర్వాత మధ్య మధ్యలో అనారోగ్యానికి గురవుతున్న తిరిగి ట్రీట్మెంట్ తీసుకొని నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఆయన అరోగ్యం పైన పలువురు పలు రకాలుగా కామెంట్లు చేసిన వాటిని లెక్క చేయకుండా దామన్న మాత్రం దృఢ సంకల్పంతో టిక్కెట్ నాదే...గెలుపు నాదే అంటూ కార్యకర్తలను ఉత్సాహ పరుస్తూ ముందుకు వెళుతున్నారు. ప్రధానంగా తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ నుండి తొలి గళం వినిపించడంతో పాటు ఆనాడు ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేసిన విషయం తెల్సిందే. సోనియా గాంధి హామీ మేరకు ఆయన రాజీనామా ను వెనక్కి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు ఓటమి చెందిన దామోదర్ రెడ్డి ఒక్కసారైనా ఎమ్మెల్యే గా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టాలనే తన చివరి లక్ష్యం తో ముందుకు పోతున్నారు.కాగా గురువారం తో 71 సంవత్సరంలోకి అడుగు పెడుతున్న దామన్న లక్ష్యం నెరవేరుతుందా... లేదా ముమ్ముందు ఏం జరగనుందో... వేచి చూడాల్సిందే.



ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే బాధ్యత గురువులదే

- ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య.

నవతెలంగాణ -రామన్నపేట

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర అద్వితీయమైనదని, ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని ప్రముఖ సహితివేత్త, దాశరధి పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య అన్నారు. బుధవారం స్థానిక శ్రీ హిందూ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను లయి న్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఎస్ సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొడ్డు శంకరయ్య, యాపాల కృష్ణారెడ్డి, బొడ్డు వెంకటేశం, గోవర్ధనా చారి, సూర్యనారాయణ, నూల సిద్ధప్ప, అనువర్ణాదేవి, అనంతరెడ్డి, డాక్టర్ బెల్లి యాదయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ, శ్రీ హిందూ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పనకంటి భాస్కరరావు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ట్రాన్స్ జెండర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

ట్రాన్స్ జెండర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యస్ .వెంకట్ రావు మాట్లాడుతూ జిల్లా లో ఉన్న ట్రాన్స్ జెండర్స్ అందరు కూడా ఓటు హక్కు ని వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు హక్కు లేని వారు నమోదు చేసుకోవాలని అలాగే భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమానహక్కులు సమాన అవకాశాలు కల్పించిందన్నారు, ట్రాన్స్ జెండర్స్ కి షెల్టర్ ఏర్పాటు చేయటం కోసం ప్రతిపాదనలు పంపిస్తామని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా లో ఉన్న ట్రాన్స్ జెండర్స్ కి గుర్తింపు కార్డులు అందించారు. ట్రాన్స్ జెండర్స్ గుర్తింపు కార్డు లేని వారు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , జడ్పి సీఈఓ సురేష్ , జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగన్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్, ఉపాధ్యక్షులు ముత్యాల విజయకుమార్, నాయకులు కొలను వేణుగోపాల్ రెడ్డి,నీళ్ళ జంగయ్య,వీడం వెంకటేష్,తండ వెంకన్న, సామ రామిరెడ్డి,బొడిగే నరసింహ గౌడ్, వలిగొండ మాధవులు,కాట్రోత్ లాలు, కందగట్ల మురళీధర్,కొలుకులపల్లి జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు మల్లాపురం ఎంపిక

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్- 2023 జిల్లా స్థాయి అవార్డుకు యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం గ్రామం ఎంపిక అయింది. గ్రామంలో పరిశుభ్రత, పచ్చదనం, మౌలిక సదుపాయాలు కల్పన వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అవార్డును అందజేశారు. బుధవారం, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ కర్రే వెంకటయ్య ఈ అవార్డు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జడ్పిటిసి తోటకూర అనురాధ, ఎంపీపీ చీర శ్రీశైలం, ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసన

నవతెలంగాణ - భువనగిరి

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా భువనగిరి పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద నిరసన పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి కోఆర్డినేటర్ మన్నే సంజీవ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దుసరి చంద్రశేఖర్ గౌడ్ తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి సుధాకర్ రెడ్డి టిఎన్ఎస్ఎఫ్ భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు ఆరేపల్లి రాము, టి డి పి రాష్ట్ర కార్యదర్శి సిద్ధగోని ధనుంజయగౌడ్, పోచంపల్లి మండల గౌరవ అధ్యక్షులు భరత్ భూషణ్, భువనగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి సైదులు, బీబీనగర్ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, పోచంపల్లి పట్టణఅధ్యక్షులు బైరు లక్ష్మయ్య, కృష్ణమూర్తి బండి యాదయ్య కడారి నాగ మల్లయ్య బిక్షపతి పాల్గొన్నారు.

కలెక్టరేట్‌ను సందర్శించిన జార్ఖండ్ ఆఫీసర్స్

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

జార్ఖండ్ కు చెందిన 21 మంది ప్రభుత్వ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ప్రొబేషనరీ ఆఫీసర్స్ భారతదేశం స్టడీస్ టూర్ లో భాగంగా బుధవారం జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కాన్ఫరెన్స్ హాలులో వారితో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఎ.భాస్కరరావు సమావేశమై జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాల అమలు తీరును వివరించారు.

భూ సేకరణ పై సమీక్ష సమావేశం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలో గల టీఎస్ఐఐసి , కాళేశ్వరం ప్రాజెక్టు, దేవాదుల ప్రాజెక్టు, యాదగిరిగుట్ట డెవలప్మెంట్ పనులకు సంబంధించిన భూసేకరణ గురించి జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఎ.భాస్కరరావు కాన్ఫరెన్స్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా చివరి సమీక్షా సమావేశంలో ఇచ్చిన ఆదేశాల అమలు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు, భూమి నష్ట పరిహారం పంపిణీ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా నృసింహసాగర్ రిజర్వాయర్ నిర్మాణంలో మునిగిపోతున్న తిమ్మాపూర్ గ్రామానికి కంటానికి సంబంధించిన అవార్డును ఆమోదించుటకు నిర్ణయించారు. లప్పనాయక్ తండా గ్రామ కంఠం ఇళ్లకు నష్టం పరిహారాన్ని త్వరలో పంపిణీ చేయాలని నిర్ణయించారు. చోగ్ల నాయక్ తండాలకు సంబంధించి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, ఇళ్ల సర్వే చేయించాలని నిర్ణయించారు. రివ్యూ మీటింగ్లో పాకేజ్-14, 15, 16 యొక్క కెనాల్స్ భూసేకరణ కూడా వేగవంతం చేయాలని ఎస్ డి సి ని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో రెవిన్యూ డివిజన్ అధికారులు అమరేందర్, జగన్నాథరావు, ప్రాజెక్టు ఎస్ఈ శ్రీనివాస్, ఈఈ ఇరిగేషన్, అధికారులు, సంబందిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫొటో జాబితా రూపకల్పనలో సహకారమందించాలి

- అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

నవతెలంగాణ- భువనగిరిరూరల్



ఓటరు జాబితా రూపకల్పనలో సహకారం అందించాలని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఎ.భాస్కరరావు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బుధవారం కాన్ఫరెన్స్ హాల్లో ఆయన వారితో సమావేశమై మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని కోరారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 19వ తేదీ వరకు నూతన ఓటర్ నమోదు, ఓటరు జాబితా సవరణల ప్రక్రియ కొనసాగుతుందని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల వారు తమ ఏజెంట్లను నియమించి బూత్ స్థాయి అధికారులతో కలిసి స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేలా కృషి చేయాలని తెలిపారు. ఫొటో ఓటరు జాబితాలో ఏవైనా పొరపాట్లు ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో, భువనగిరి ఆర్డీవో కార్యాలయంలో, ఆలేరు తాసిల్దార్ కార్యాలయంలో ఈవీఎం ప్రదర్శనా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నుండి జహంగీర్, బటు రామచంద్రయ్య, కాంగ్రెస్ నుండి యాకూబ్, బీజేపీ నుండి ఎన్ నర్సింగరావు, బీఆర్ఎస్ నుండి నితిష్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన రాష్ట్రపతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో వర్చువల్ పద్ధతిలో బుధవారం భారత రాష్ట్రపతి దౌపది ముర్ము ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నివసించే అట్టడుగు వర్గాల ప్రజలకు ఆరోగ్య సేవలను ఒకే వేదిక ద్వారా అందించడం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి వీరారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో నివసించే ప్రజలందరూ సేవలు ఉపయోగించుకోవాలన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ఈ నెల 17 నుండి అక్టోబరు 2 వరకు ఆయుష్మాన్ భవ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అనంతరం అవయవ దానం చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలువుల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ యడ్ల రాజేందర్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చిన్నా నాయక్, డిఎల్బీ, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ పాపారావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్, ఎన్సిడి పిఓ డాక్టర్ పి.వినోద్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్నికల నిర్వహణలో బాధ్యతాయుతంగా పని చేయాలి

- బీ.ఆర్డీఓ చెన్నయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాబోయే ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి సెక్టోరియల్ అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మిర్యాలగూడ ఆర్డీవో చెన్నయ్య అన్నారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన సెక్టోరియల్ అధికారుల అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సెక్టోరియల్ అధికారులకు ఎన్నికల బాధ్యతలపై కూలంకషంగా వివరించారు. ఎన్నికలకు ముందే తన సెక్టార్ పరిధిలోని పోలీస్ స్టేషన్లో సందర్శించి ఆయా పరిధిలోని గత ఎన్నికల్లో జరిగిన పలు అంశాలను సేకరించి పొందుపరచుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ఎవరు అడ్డంకులు కల్పించిన పూర్తి అధికారం సెక్టోరియల్ అధికారులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని అంశాలపై గురువారం శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ఎన్నికలు బాధ్యతాయుతంగా నెరవేర్చేందుకు సంసిద్ధులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

సాయుధ పోరాటవార్షికోత్సవాలను జయప్రదం చేయండి

నవ తెలంగాణ-తుర్కపల్లి

భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం,పేదల హక్కుల కోసం,నైజాం రాచరిక వ్యవస్థ నిర్మూలన కోసం గ్రామీణ భూస్వామ్య దొరల దౌర్జన్యాల అంతం కోసం, జరిగిన మహత్తర సాయుధ రైతాంగ పోరాటం 75వ వార్షికోత్సవాలను ఘనంగా జరిపి జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆనాటి పోరాట యోధులను స్మరించుకుని, మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న అమరవీరుల స్థూపాల వద్ద శ్రద్ధాంజలి ఘట్టించాలని తెలిపారు. అనునిత్యం పేదప్రజల అభ్యున్నతి కోసం ఎర్ర జెండా పార్టీ సిపిఐ పోరాటాలు చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.17న జరిగే 75వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

కాంగ్రెస్‌విజయభేరి సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ- భువనగిరి రూరల్

ఈనెల 17వ తేదీన తుక్కుగూడ ప్రాంతంలో కాంగ్రెస్ నిర్వహిస్తున్న విజయభేరి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లందాసు ఆదినారాయణకోరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల మరియు మండల కార్యవర్గ సభ్యులతో సమావేశ నిర్వహించి మాట్లాడారు. బహిరంగ సభకు భువనగిరి మండలం నుండి వేలాదిగా కార్యకర్తలు తరలి వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోట మహేందర్ ఎడ్ల శ్రీనివాస్ చుక్క స్వామి ఓరుగంటి ఆంజనేయులు గులాం రసూల్ రాజు లోర్ధయ గంగాదేవి రవి శ్రీరాములు శ్రీనివాసచారి రాజశేఖర్ విట్టల్ వెంకటేశం స్వామి ఉమ్లా నాయక్, కరుణాకర్, సుర్వంగ నరసింహ, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి , జ్యోతి ప్రవీణ్ అన్నారు. బుధవారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి ఆలేరు ఎమ్మెల్యే గా మూడవ సారి అవకాశం కల్పించి టికెట్ కేటాయించిన సీఎం కేసీఆర్‌కి ఆలేరు నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బారి మెజారిటీతో గెలుస్తుదని ధీమా వ్యక్తం చేశారు . రాష్ట్రం లో సీఎం కెసిఆర్ రైతంగానికి పెద్దపిట వేసి, ఎన్నో అద్భుతమైన పథకాలు ప్రవేశపెట్టారని అని అన్నారు.రాష్ట్రంలో రైతులకు సాగునిటీ సమస్య లేకుండా ప్రాజెక్టులను నిర్మించి కేసీఆర్ ఎంతో మేలు చేశారని,ధాన్యం కొనుగోలు కేంద్రాలను అన్ని మండలాల్లో ఏర్పాటు చేసి, రైతు దాన్యాన్ని కొనుగోలు చేసిన తరువాత డబ్బులు ఇప్పించటంలో కెసిఆర్ ఎంతో చొరవ చూపరాని సంతోషం వ్యక్తం చేశారు. దేశంలో పరిస్థితి చక్కదిద్దెందుకు సీఎం కేసీఆర్ నేత్రత్వంలో టీఆర్ఎస్‌ను బీఆరెస్‌గా మారిందన్నారు. రైతు సర్కారు రావాలన్నదే బీఆర్ఎస్ ఆకాంక్ష అని తెలిపారు.

ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు పస్తులే..

- నాలుగు నెలలుగా అందని వేతనాలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు ప్రభుతాస్పత్రిలో నాలుగు నెలలుగా కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు సకాలంలో అందక, పస్తులు ఉండే పరిస్థితి నెలకొంది. ఈ కారణంగా కాంట్రాక్టు కార్మికులు ఆలేరు పట్టణంలో బుధవారం ఆస్పత్రి ప్రాంగణంలో సమ్మె బాట పట్టారు. ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్టు ఉద్యోగులకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, రావాల్సిన జీతాలతో కూడా కోత విధిస్తున్నారని వాపోతున్నారు. నాలుగు నెలలుగా వేతనాలు అందాకపోవడంతో కుటుంబంలో నిత్యవసర సరుకులు తెచ్చుకోలేక ,అప్పులు పుట్టాక, తెచ్చిన అప్పులు కట్టలేక, నానా ఇబ్బందులు పడుతున్నట్లు కార్మికులు చెబుతున్నారు. ఒకటో తారీకు వచ్చిందంటే చాలు, నిత్యవసర సరుకుల కొరకు ఎన్నో ఖర్చులు ఉంటాయి. పెరిగిన ధరల కనుగుణంగా జీతాలు పెరగకపోవడం ఒకవైపు అయితే, ఉన్న జీతాలలో కాంట్రాక్టర్ కోత విధిస్తుండడంతో, వేతనాలు మాత్రం సకాలంలో రాకపోవడం తో వారి బ్రతుకులు కష్టంగా మారాయి.ప్రభుత్వం నుండి 16,400 జీతం కేటాయిస్తుండగా పి.ఎఫ్., ఈ.ఎస్.ఐ. పోను 12,400 రావాల్సి ఉండగా కాంట్రాక్టరు కిషోర్ నాలుగు వేలు కోత విధించి, కేవలం 8వేలు మాత్రమే ఇస్తున్నారని కార్మికుల ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టు ఉద్యోగులు అయిన పారిశుద్ధ్య కార్మికులు, వార్డ్ బాయ్ లకు కావాల్సిన కనీస సదుపాయాలు ఇవ్వడం లేదని చెబుతున్నారు.బాత్రూములు కడగడానికి ఫినాయిల్ , కనీసం చీపురు కట్టలు కూడా ఇవ్వడం లేదని కార్మికులు వాపోతున్నారు.సొంతంగా వారి డబ్బులతో చీపురు కట్టలు కొనుక్కొని హాస్పిటల్ శుభ్రపరుస్తున్నారు , శానిటైజెర్ కార్మికుల పొట్ట కొడుతున్నారని చెబుతున్నారు. రోగులకు పెట్టె భోజనం నాణ్యత ప్రమాణాలు



పాటించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. కాంట్రాక్టరుని అడుగుదామంటే డాక్టర్లకు కూడా కాంట్రాక్టరు కలవడం లేదని నర్సులు చెప్తున్నారు. ప్రజా ప్రతినిధుల అండతోనే కాంట్రాక్టరు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని తెలుస్తోంది.కాంట్రాక్టు కార్మికులు తమ జీతాలు ఇవ్వండి అని అడిగితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని, మా కష్టాలు పరిష్కరించండని కాంట్రాక్టు కార్మికులు వాపోతున్నారు.ఎం.ఎల్.ఏ. గొంగిడి సునీత దృష్టికి సమస్యలు తీసుకువెళ్లామని, పరిష్కరించాలని కోరుతున్నారు.సమ్మె నోటీసు 8వ తేదీన ఇచిన్నప్పటికి, కాంట్రాక్టర్ ఎటువంటి సమాధానం ఇవ్వలేదని కార్మికుల జీతాల్లో కోత విధిస్తూ , వాటిని కూడా 4నెలలుగా ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంట్రాక్టరు కిషోర్ గుర్తింపుని రద్దు చేయాలని , ఉద్యోగులకు వెంటనే జీతాలు అందించేలా స్థానిక శాసన సభ్యురాలు సునీత చొరవ చూపించాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు అందుకున్న రేణిగుంట సర్పంచ్

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేటమండలం లోని రేనికుంట గ్రామ పంచాయితీ, జిల్లా స్థాయి స్వచ్ సర్వెక్షణ గ్రామీణ 2023 అవార్డును బుధవారం ప్రభుత్వ విప్పు స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కుమార్ చేతుల మీదుగా సర్పంచ్ భూరుగు భాగ్యమ్మ అందుకున్నారు. స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఇంకా గ్రామాభివృద్ధికి పరిశుభ్రత విషయంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమములో డిఆర్డిఓ పిడి నాగి రెడ్డి , డిపిఓ సునంద , ఎంపిడిఓ జ్ఞాన ప్రకాష్ , %ఎజూశీ% దినకర్ , కార్యదర్శి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అంత్యక్రియల్లో ఎమ్మెల్యే పైళ్ల

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి మండల తుక్కాపూర్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్ తండ్రి రాసాల యాదయ్య యాదవ్ అనారోగ్యంతో చనిపోగా, బుధవారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి హాజరై , ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియలకు హాజరైన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, సర్పంచ్ నోముల పద్మ మహేందర్రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాసాల శేఖర్ యాదవ్, రత్నపురం పురుషోత్తం, నల్ల మాస సత్యనారాయణ గౌడ్, జనగామ మహేష్, పాల క్రాంతి గౌడ్, కోల్లోజు వెంకటాచారి, రాసాల కుమార్, ఉపసర్పంచ్ ముంత సతీష్ యాదవ్ ఉన్నారు.

ఉత్తమ పంచాయతీగా పుట్టపాక

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం



స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ - 2023 లో పల్లె ప్రగతిలో భాగంగా మండలంలోని పుట్టపాక గ్రామం ఎన్నికయింది.గ్రామంలో చేసిన పలు అభివృద్ధి పనులకు లభించిన మార్కుల ఆధారంగా పుట్టపాక ఉత్తమ గ్రామ పంచాయతీగా పుట్టపాక ని ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ శ్రీ సామల భాస్కర్ నీ శాలువాతో సత్కరించారు.జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఉత్తమ గ్రామ పంచాయతీగా పత్రాన్ని అందజేసినారు. ఈ సందర్భంగా సామల భాస్కర్ మాట్లాడుతూ పుట్టపాక గ్రామం ను ఎంపిక చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ పరిశ్రమల,చేనేత మరియు జౌళీశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ గుంతకండ్ల జగదీశ్ రెడ్డి,మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి గ్రామ ప్రజల కృతజ్ఞతలు తెలిపారు.సన్మాన కార్యక్రమంలో ఎంపీపీ గుప్త ఉమాదేవి, పుట్టపాక ఎంపీటీసీ సభ్యులు మర్రి వసంత, ఎంపీడీవో రాములు,పంచాయతీ కార్యదర్శి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

20 నుండి వంట కార్మికుల నిరవధిక సమ్మె

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజనం కార్మికుల వంట బిల్లులను వెంటనే చెల్లించాలంటూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన వంట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజనం కార్మికులకు సకాలంలో బిల్లులను చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మధ్యాహ్నం భోజనాల బిల్లులు సక్రమంగా రాక కార్మికులు అప్పులు చేసి పాఠశాలలో విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పిస్తున్నారని తెలిపారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో జగన్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాగుల వసంత, ముంతాజ్ బేగం, బుచ్చమ్మ, సంధ్య, మమత, లక్ష్మీ, నిర్మల, అండాలు, శ్యా%శీ%, కృష్ణ, అండాలు లలిత లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జునసాగర్ శాలివాహన సంఘం నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బిజెపి సీనియర్ నాయకులు కాంశెట్టి మారయ్యను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, జిల్లా నాయకులు గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి బుధవారం పార్టీలోకి ఆహ్వానించారు.

నేడు టాప్రా ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

టాప్రా ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని యూటిఎఫ్ భవన్‌లో మ్యాక్సివిజన్ శ్రీ మహాలక్ష్మి కంటి ఆస్పత్రి వనస్థలిపురం హైదరాబాద్ వారిచే నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు టాప్రా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నూకల జగదీష్ చంద్ర, పందిరి శ్యాంసుందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కొన్‌రెడ్డి లక్ష్మయ్య అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదోడ్ల రవీందర్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి లక్ష్మయ్య ఆరోగ్య పరిస్థితిని గురించి వైద్యులను అడిగి తెలుసుకొని చేతి ఖర్చుల నిమిత్తం లక్ష్మయ్యకు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల గ్రామానికి చెందిన కార్పెంటర్ సభ్యులు గడగోజు వెంకటాచారి మాతృమూర్తి గడగోజు గోవిందమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం నకిరేకల్ పట్టణ కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10,500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు తాటికొండ లక్ష్మయ్య, గడగోజు నరసింహచారి, మోపురి చంద్రమౌళి, గడగోజు విశ్వజ్ఞాచారి, దిగోజు వెంకటాచారి, తుంగతుర్తి నరసింహచారి, తాడోజు నాగార్జునచారి, తరుణోజు కృష్ణమాచారి, మొరోజు బ్రహ్మాచారి పాల్గొన్నారు.

కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలి

- సమగ్ర శిక్ష ఉద్యోగుల బిక్షాటన కార్యక్రమం

నవతెలంగాణ -భువనగిరిరూరల్



విద్యాశాఖలో భాగంగా సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 13వ రోజుకు చేరాయి. ఈ దీక్షలను ఉద్దేశించి సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి దొమ్మాట భాస్కర్ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా విద్యా శాఖలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఈ నిర్లక్ష్య ధోరణి సరైనది కాదని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని లేనిపక్షంలో శాంతియుతంగా నిరసన చేస్తున్న ఈ పోరాటాన్ని ఉదృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం యాదాద్రి జిల్లా కమిటీ నాయకులు శ్రావణ్, రవి స్వామి, ప్రసాద్, నాగార్జున, తిరుపతి, యాదగిరి, మోహనా చారి, శ్రీనివాస్, మహేష్, శివరంజని కవిత, చైతన్య, సునీత, రేణుక సంజీవ లు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-దేవరకొండ

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు దేవరకొండ సీఐ నాగభూషణరావు తెలిపారు. ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఉసిరికాయల గ్రామానికి చెందిన చీమ్మల నరేష్(31) ఏపీ 24 టీ బి7786 నెంబరు గల బొగ్గు లోడు లారీపై టేకులపల్లి నుండి కర్నూలు వెళుతుండగా, దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామ శివారులో లారీ టైరు పగిలి పోయినట్లు సిఐ తెలిపారు. లారీ టైర్లు బాగు చేసేందుకు మండలంలోని కొమ్మేపల్లి ఎక్స్ రోడ్డు సమీపాన ఉన్న పంచర్ షాప్ వద్దకు వచ్చి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని కారు అతివేగంగాఢీకొనడంతో నరేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని అన్న రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



శాలివాహన సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వేములపల్లి

శాలివాహన సంఘం గ్రామ కమిటీని మండల కేంద్రంలో బుధవారం ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా తోట సైదులు, ఉపాధ్యక్షుడిగా మల్లికంటి గణేష్ ప్రధాన కార్యదర్శిగా ధూపటి హరికృష్ణ ఎన్నికయ్యారు. మరికొందరితో కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాలివాహన సంఘం అభివృద్ధికి, వారి సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతమన్నారు. అందరి సహకారంతో గ్రామ కమిటీని ఎన్నుకున్నామని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టి మల్ల సైదులు, నిమ్మనగోటి శ్రీను, మల్లికంటి సంపత్, నిమ్మనగోటి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

చేపలవేటకు వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ-వేములపల్లి



చెరువులో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఆమనగల్ గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆమనగల్ గ్రామపంచాయతీ రావువారిగూడెం గ్రామానికి చెందిన పేర బోయిన నాగరాజు (25) మంగళవారం చేపల వేటకు వెళ్లాడు. వల కాళ్ళకు చుట్టుకోవడంతో చెరువులో శవమై తేలాడు. బుధవారం చెరువులో తేలడంతో చెరువు కాపలాదారులు గమనించి పోలీసులకు తెలియజేశారు. పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

పథకాలు అమలు చేయడంలో పాలకులు విఫలం

నవతెలంగాణ-వేములపల్లి

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారని, అందని ద్రాక్ష లాగా మిగిలి పోతున్నాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు తరహా పథకాలు అర్హులైన పేదలకు ఇవ్వకుండా వారి పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇవ్వడం సమంజసం కాదన్నారు. సంక్షేమ పథకాల అమలుపై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి అర్హులైన పేదలకు అందేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మాడ్గులపల్లి మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, మండల నాయకులు పాల్వాయి రాంరెడ్డి, ప్రణీత్‌రెడ్డి, కోడిరెక్క వెంకన్న, రెమడాల భిక్షం, పతాని శ్రీను, పుట్టల సైదులు, తక్కెళ్ళపల్లి ఏసుబాబు, వడ్డెగాని సైదులు, మల్లికార్జునరావు, యాసాని లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

10 వ రోజుకు చేరిన సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల రిలే దీక్షలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల రిలే దీక్షలు మంగళవారం 10 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి మాట్లాడారు. సమగ్రశిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు బోయ శ్రీనివాస్, సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు తిరందాసు సంతోష్ కుమార్,ఉపాధ్యక్షులు యాట వెంకట్, ఎండి.రఫీ, ఇటికాల రమేష్‌కుమార్, చౌడోజు శ్రీధర్, కామనబోయిన కేశవులు, పగిడిపాటి ప్రవీణ్, చందపాక నాగరాజు, కేసాని లక్ష్మీ మహేందర్, కునుకుంట్ల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

వరిలో తడి,పొడి పద్ధతి లాభదాయకం

నవతెలంగాణ-కేతపల్లి

వరి సాగులో తడి పొడి పద్ధతులను అవలంబించడం వల్ల ఎంతో లాభదాయకమని కోర్ కార్బోనిక్ సొల్యూషన్స్ లిమిటెడ్, స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ సూపర్వైజర్ బీ.నాగరాజు అన్నారు. కేతపల్లి మండలంలోని కొప్పోలు గ్రామంలో సాగవుతున్న వరి పంట పొలాలను బుధవారం రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తడి పొడి పద్ధతి అవలంబించడం వల్ల మీథేన్ గ్యాస్ ను తగ్గించటంతో పాటు వరి వేరు వ్యవస్థ బలంగా ఏర్పడుతుందని చెప్పారు. చీడపీడలు దోమ కాటు నివారణకు ఈ పద్ధతి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. కోత సమయంలో భారీ వర్షాలకు ,గాలి దుమారానికి వరి నేలకు పడిపోకుండా కాపాడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఉల్లెందుల యాదగిరి, గ్రామ మోడల్ రైతు సిహెచ్.చంద్రయ్య, రైతులు డీ. కాంతయ్య, ఎన్.వెంకట్‌రెడ్డి, జీ.ఉప్పిరెడ్డి, ఎస్.సోమిరెడ్డి, కే.బిక్షంరెడ్డి, పలువురు రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయభేరీ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-దేవరకొండ

ఈనెల 17 న హైదరాబాద్ తుక్కుగూడా లో జరుగె కాంగ్రెస్ విజయభేరీ సభను విజయవంతం చేయాలని నల్గొండ డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్.దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ కార్యకర్తలకు సూచించారు. బుధవారం దేవరకొండ లో మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో సభకు వెళ్లి విజయవంతం చేయాలని కోరారు. జాతీయస్థాయి నాయకులు హాజరవుతున్నందున ప్రజలు తరలిరావాలన్నారు. ఈసమావేశంలో పీసీసీ సభ్యులు నర్సింహారెడ్డి, సిరాజ్ ఖాన్, మాధవ రెడ్డి, ఏ వి రెడ్డి, యూనిస్, శ్రీధర్ రెడ్డి,రాజేష్ రెడ్డి,పవన్, పార్వతి, బుజ్జి,లక్ష్మీరాంసింగ్, హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని యాద్గార్ పల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం తాళాలను సూపర్వైజర్ సంధ్య పగలకొట్టే ప్రయత్నం చేయగా ఆయన అడ్డుకొని మాట్లాడారు. అంగన్వాడి టీచర్లకు నెలకి రూ.26 వేలు, ఆయాలకు 20వేల రూపాయలు అందించాలని, పిఎఫ్, ఈఎస్ఐ లాంటివి వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, సైదులు, కాజా మొయినుద్దీన్, యాదగిరి, రమణ, లక్ష్మి, మట్టమ్మ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న అంగన్‌వాడి సిబ్బందికి మరణం చావు ఖర్చులకోసం డబ్బులు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించడం బాధాకరమని మండల వ్యాప్తంగా ఉన్న 90 మంది అంగన్ వాడి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట మూడవరోజూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వం వెంటనే తమ సేవలను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి భాగ్యలక్ష్మి, ప్రజ్ఞాపురం ఉమా, వేముల లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

బారి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడారు. మూడు రోజులుగా ఏఐటియుసి ,సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి లు సమ్మె చేస్తున్న చర్చలు జరపకుండ ఐసిడిఎస్ కమిషనర్, ప్రభుత్వం అంగన్వాడీ లపై వత్తిడి చేస్తున్నారని ఆరోపించారు.సమ్మె కు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ రెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఆర్.అంజయ్య నాయక్ ,సంగీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీజిల్లా అధ్యక్షులు నూనే రామస్వామి,అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు వనం రాధిక, మమత,అరుణ,సుజాత,మనెమ్మ గోపిక,మహిత,కవిత, మంగా,వినోద తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం 26 వేలు



దేవరకొండ

ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసహారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం దేవరకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బుచ్చిరెడ్డి, జూలూరి వెంకట రాములు, విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారీ ర్యాలీ

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దేవరకొండ లో జరిగిన అంగన్వాడీ ల సమ్మె మూడవ రోజు బుధవారం దేవరకొండ ఐసీడీఎస్ కార్యలయం నుండి, బస్ స్టాండ్ వరకు అంగన్వాడిలు భారీ ర్యాలీ తీశారు.

చండూరు : అంగన్వాడీ లను రెగ్యులర్ చేయాలని , కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య అన్నారు. ఏఐటీయూసీ, సీఐటీయూసీ సంఘాలు హాజరై స్థానిక ఎంఆర్ఓ కార్యాలయం ముందు 3వ రోజు అంగన్వాడీల సమ్మెలో పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దోటి వెంకన్న గంట రమేష్, సిహెచ్.ఉషయ్య, మండల అధ్యక్షుడు గడ్డం నవీన్, అంగన్వాడి టీచర్లు కేదారి, జగదీశ్వరి,సునీత, శోభ, పార్వతమ్మ, సునీత, విజయ నిర్మల తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లి గ్రామపంచాయతీకి ఉత్తమ సేవా అవార్డు

నవతెలంగాణ-నాంపల్లి

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 అవార్డుల్లో భాగంగా నాంపల్లి మండల కేంద్ర గ్రామ పంచాయతీకి మరుగుదొడ్ల నిర్వహణ, పారిశుద్ధ్య పనుల నిర్వహణలో చేసిన ఉత్తమ సేవలకుగాను 5 వేల పైగా జనాభా కలిగిన గ్రామ పంచాయతీల కేటగిరీలో ఉత్తమ సేవా అవార్డు వచ్చింది. ఈ అవార్డును బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి సమక్షంలో జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నల్లగొండ, దేవరకొండ, నకిరేకల్ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, రవీంద్ర కుమార్ నాయక్, చిరుమర్తి లింగయ్య, జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ చేతుల మీదుగా నాంపల్లి సర్పంచ్ కుంభం విజయ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే శేషు కుమార్, పంచాయతీ కార్యదర్శి సయ్యద్ బాబా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి కాళిందిని, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, కామిశెట్టి పాండు, నాంపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాలెంక గురుపాదం, ఉపాధ్యక్షుడు కోరె మురళి పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌కు బయల్దేరిన మధ్యాహ్న భోజన కార్మికులు

నవతెలంగాణ-చండూరు

చండూరు మధ్యాహ్న భోజన కార్మికులు బుధవారం చలో హైదరాబాద్ కార్యక్రమము బయలుదేరారు. సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముత్త వాణి, కట్ట ఇందు, మరియమ్మ, పల్లె కవిత, ఇరిగి యాదమ్మ జయమ్మ, బోడ మహేశ్వరి, సుగుణమ్మ, బొడ్డుపల్లి మంగమ్మ సీత కమలమ్మ సీత యాదమ్మ, రాములమ్మ కొండెడ్డి రేణుక, తదితరులు పాల్గొన్నారు.

జేఎల్ ప్రశ్న పత్రాన్ని పునః పరీక్షించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జేఎల్(జూనియర్ లెక్చరర్)ఆంగ్ల ప్రశ్నపత్రానికి వ్యాలిడిటీ లేదని నిరుద్యోగ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మిర్యాలగూడలో మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ ప్రకటించిన సిలబస్ ప్రకారం ప్రశ్న పత్రాన్ని తయారు చేయకుండా సిలబస్‌లో లేని అంశాలే 70శాతం వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం టీఎస్పీఎస్సీ అధికారులు ప్రశ్న పత్రాన్ని సమీక్షించి, అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేఎల్ అభ్యర్థులు సోమయ్యబాలు, పద్మ,వెంకన్న,నిరుద్యోగ జేఎల్ ఆంగ్ల అభ్యర్థులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను ఆదుకోండి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

తెలంగాణ ఉద్యమంలో పార్టీ సీనియర్ నాయకులను, ఉద్యమకారులను ఇకనైనా గుర్తించి తగిన ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ అన్నారు. చిట్యాల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని బాల నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో తెలంగాణ ఉద్యమకారుడు జోగు అశోక్ అధ్యక్షతన బుధవారం జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ఉద్యమ కారులను గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు నరసింహారెడ్డి,కొల్లోజు శ్రీనివాస్, గోపగాని నరసింహ గౌడ్, కూనూరు శంకర్ గౌడ్, ఓర్సు వెంకటేశ్వర్లు, వెల్దుర్తి రాజు, జి .శ్రవణ్ చారి, బింగిలింగస్వామి, పాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారెడ్డికి నివాళులు

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన పోషం కృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆయన మృతదేహానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బుసిరెడ్డి పాండురంగారెడ్డి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈయన వెంట తిరుమలగిరి మండలం వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ కుమార్‌రెడ్డి, సర్పంచులు కూన్‌రెడ్డి మల్లారెడ్డి, పమ్మి జనార్ధన్ రెడ్డి, ఉపసర్పంచ్ ప్రదీప్‌రెడ్డి, తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు శరత్‌రెడ్డి, వంగాల భాస్కర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

టోర్నమెంట్ సెలక్షన్స్‌లో ఏవీఎం విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నకిరేకల్

మండల స్థాయి టోర్నమెంట్ సెలక్షన్స్‌లో ఏవీఎం ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్నరెడ్డి తెలిపారు. కబడ్డీ అండర్-14 బాలుర విభాగంలో ఏడుగురు, బాలికల విభాగంలో ముగ్గురు, అండర్-17 బాలుర విభాగంలో ఆరుగురు, బాలికల విభాగంలో ఇద్దరు, కో అండర్ 14 బాలుర విభాగంలో ఒకరు, అండర్ 17 బాలికల విభాగంలో ఒకరు, వాలీబాల్ అండర్ 14 బాలుర విభాగంలో 8 మంది, అండర్ 17 బాలికల విభాగంలో ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్టు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను తస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, అడ్మినిస్ట్రేటర్ శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు జితేందర్‌రెడ్డి, శంకర్, ఉపేందర్ అభినందించారు.

బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వినోద్‌చారి దరఖాస్తు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



బీఎస్పీ నల్లగొండ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ కొల్లోజు వినోద్‌చారి బుధవారం బీఎస్పీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వినోద్‌చారి మాట్లాడుతూ నిత్యం ప్రజలలో ఉండి ప్రభుత్వంపై పోరాటం చేస్తూ, మధ్యతరగతి కుటుంబానికి చెందిన తనకు టికెట్ ఇవ్వాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కోరినట్లు తెలిపారు.

ఉపాధిహామీ పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఉపాధి హామీ పనులలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని ఏపీ డి జి. శైలజ అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు మండలంలోని 26 గ్రామపంచాయతీలకు సంబంధించిన ఉపాధి హామీ పథకం కింద చేపట్టినటువంటి పనుల వివరాలను గ్రామాల వారీగా రికార్డు పత్రాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా కొంతమంది సిబ్బంది పనులకు సంబంధించినటువంటి రికార్డు పత్రాలలో సంతకాలు లేకపోవడంతో వారు ఆగ్రహించారు. ప్రతి సిబ్బంది కూడా ఉపాధి హామీ పనులు పూర్తయిన వెనువెంటనే సంతకాలు చేసి పూర్తి వివరాలను రికార్డులలో నమోదు చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాలరావు, ఎంపీడీవో బాలరాజు రెడ్డి, రమేష్, రామచంద్రనాయక్ ,చంద్రశేఖర రావు, చంద్రయ్య, రాజు తదితర ఉపాధి హామీ సిబ్బంది ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

కారు అద్దాలు పగుల గొట్టి రూ 4.74 లక్షల చోరీ

నవతెలంగాణ-దామరచర్ల

ఒక హెుటల్ ఎదుట ఆపి ఉన్న కారు అద్దాలు పగులగొట్టి అందులో నుంచి 4.74 లక్షలు గల బైగు తో ఇద్దరు వ్యక్తులు బైక్ పై ఉదాయించిన సంఘటన దామరచర్ల లో బుధవారం చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దామరచర్లకు చెందిన అజ్మీర మాలు ,వెంకటరెడ్డి , అంజయ్య,రామారావు ,లక్ష్మణ్ ,రమేష్ ,రాజేంద్ర బాబులు గతంలో తాము కొనుగోలు చేసిన ఇంటి స్థలాన్ని ఇతరులకు విక్రయించారు. కొనుగోలు చేసిన వారికి ఈరోజు మధ్యాహ్నం మిర్యాలగూడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారు. కొనుగోలు దారుడు ఇచ్చిన రూ 4.74 లక్షలు తీసుకొని వారు కారులో దామరచర్ల కు వచ్చారు. భోజనం చేసేందుకు కారును గ్రాండ్ శ్రీ హెుటల్ ఎదుట నిలిపి డబ్బులు ఉన్న బ్యాగును లోపలపెట్టి తాళం వేసి హెుటల్ లోకి వెళ్లారు. హెల్మెట్లు ధరించిన ఇద్దరు వ్యక్తులు బైక్ పై రాగా ,ఒకరు బైక్ పై ఉండగా మరొకరు కారు అద్దాలు పగులగొట్టి డబ్బు సంచిని తీసుకొని అదే బైక్ పై ఉదాయించారు.బాధితుల పిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టిన ఐసీడీఎస్ అధికారులు

నవతెలంగాణ-పెద్దవూర

తమ డిమాండ్ల సాధన కోసం ఓవైపున అంగన్వాడీ లు శాంతియుతంగా సమ్మెలో పాల్గొంటుంటే మరో వైపున ఐసీడీఎస్ అధికారులు దౌర్జన్యంగా అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టి ఓపెన్ చేసిన దుర్ఘటన నల్గొండ జిల్లా పెద్దవూర మండలం నాగార్జున సాగర్,నిడమనూరు మండలం లో చోటుచేసుకుంది.ఐసీడీఎస్ అధికారులు అంగన్వాడీ సెంటర్ల పై ఐసిడీఎస్ ఎస్ అధికారుల దౌర్జన్యాన్ని అంగన్వాడీ టీచర్లు తీవ్రంగా ఖండించారు.అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారులు పోలీసుల బందోబస్తుతో బుధవారం నాగార్జున సాగర్ పరిధిలో ఎనిమిది అంగన్వాడి కేంద్రాలు, పెద్దవూర మండలం లోకొన్ని చోట్ల తాళాలు పగలగొట్టుటకు ప్రయత్నాలు జరిగాయి.

అడవిదేవులపల్లికి ఉత్తమ గ్రామపంచాయతీఅవార్డు

నవతెలంగాణ-అడవిదేవులపల్లి



స్వచ భారత్ మిషన్ గ్రామీణలో భాగంగా అడవిదేవులపల్లి గ్రామ పంచాయితీకి జిల్లా ఉత్తమ గ్రామ పంచాయితీ అవార్డ్ అందుకుంటున్న గ్రామ సర్పంచ్ కొత్త మర్రిరెడ్డి, ఉపసర్పంచ్ కేశబోయిన కొండలు పంచాయితి కార్యదర్శి కత్తి వాసుదేవరెడ్డి, ఎంపిడిఓ ఎండీ.షరీఫ్, ఎంపీఓ జే.లలిత సుబ్బారెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

రైతాంగ సాయుధ పోరాటానికి పలివెల గ్రామం నాంది

నవతెలంగాణ-మునుగోడు

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పలివెల గ్రామం రజాకార్లకు వ్యతిరేకంగా పలివెల గ్రామంలోని ఎంతోమంది సాయుధ పోరాట యోధులు నాంది పలికారని నల్లగొండ సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కొనియాడారు బుధవారం మండల పరిధిలోని పలివెల గ్రామంలో సాయుధ రైతాంగ పోరాటాల వారోత్సవాల్లో భాగంగా సిపిఐ జెండాను ఆవిష్కరించి మాజీ ఎమ్మెల్యే తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొండవీటి గుర్నాథ్ రెడ్డి పూలమాలలు వేసి రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయులు కొండవీటి బచ్చిరెడ్డి జగన్మోహన్ రెడ్డి గోస్కొండ పెద్దులు రెడ్డిమల్ల రాములు భవనం జాన్ రెడ్డి కోటమ్మ అంతటి రామచంద్రులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా అమరులను వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్,తీర్పారి వెంకటేశ్వర్లు, మండల మాజీ కార్యదర్శి సురిగి చలపతి, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, మాజీ ఎంపీపీ మాధగోని సాయిలు, మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య, దుబ్బ వెంకన్న, మందుల పాండు,పలివల గ్రామ కార్యదర్శి కృష్ణయ్య, బండారు శంకర్, గోస్కొండ మల్లేష్ మాధగోని సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పంట రుణాలు రెన్యువల్ చేయాలి

•కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



సీజన్ ముగుస్తున్నందున రుణ మాఫీ పొందిన రైతులకు రెన్యువల్ చేసి కొత్త పంట రుణాలు త్వరగా పూర్తి చేయాలని బ్యాంకర్లను జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వ్యవసాయ అధికారులు,బ్యాంకర్ లు,ఎం.పి.డి. ఓ లతో సమావేశం ఏర్పాటు చేసి పంట రుణాల పంపిణీ,యూరియా,ఎరువుల నిల్వలు,పంపిణీ పై మండలం ల వారీగా సమీక్షించారు. జిల్లా లో కొత్త పంట రుణం రెన్యువల్ సాధింపు ప్రగతి ఆశించిన పురోగతి లేదని,768 కోట్ల రుణ మాఫీ కు గాను 272 కోట్ల రూ.లు మాత్రమే రెన్యువల్ చేశారని అన్నారు.బ్యాంక్ ల వారీగా పంట రుణం ఫ్రెష్ లోన్,రెన్యువల్ సమీక్షించారు.లీడ్ బ్యాంక్ ఎస్.బి.ఐ ద్వారా లోన్ అకౌంట్ లు రెన్యువల్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎల్.డి.యం.ను ఆదేశించారు. అన్ని బ్యాంక్ లు సీజన్ పూర్తి అవుతున్నందున వారం రోజుల్లో రెన్యువల్ చేసి రైతుల కు కొత్త రుణం లు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో యూరియా,ఎరువుల కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మండలం ల వారీగా పి. ఏ .సి.ఎస్.,ప్రైవేట్ షాప్ లలో యూరియా ఎంత కేటాయించారు, ఎంత స్టాక్ వుంది, డిమాండ్ ఎంత వుంది కొరత వుందా సమీక్షించి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.వ్యవసాయ అధికారులు ఐ.ఎఫ్.ఎం.ఎస్ పోర్టల్ లో ఎరువుల స్టాక్ అప్ డేట్ చేయాలని,ఎం. ఓ.పి.,కాంప్లెక్స్,డి. ఏ.పి.ఎరువులు కూడా రైతులకు అందుబాటు లో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,వ్యవసాయ శాఖ జె.డి.శ్రావణ్,ఎల్.డి.యం. శ్రామిక్ ,జడ్.పి.సి. ఈ. ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతినే పూజిద్దాం

వినాకచవితి సందర్భంగా ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అనుకూల, సహజ సిద్ధమైన రంగులను ఉపయోగించి తయారు చేసిన మట్టి గణపతి విగ్రహాలని పూజిద్దాం అని జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడం కోసం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వారు రూపొందించిన పోస్టర్ ను బుధవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 న నల్లగొండ పట్టణం లోని గడియారం సెంటర్ లో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో 2000 మట్టి గణపతి విగ్రహాలని ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో రవి ,పర్యావరణ ఇంజినీర్ సురేష్ బాబు, తహశీల్దార్ శ్రీనివాస్, పర్యావరణ శాస్త్రవేత్త డా. పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులను అడ్డుకున్న వార్డు ప్రజలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని హనుమాన్ పేట అంగన్వాడీ కేంద్రాన్ని తాళాలు పగలుగొట్టుతున్న అధికారులను వార్డు ప్రజలు, కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి శ్యామ్ సుందర్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచర్లు, ఆయాలు తమ హక్కుల సాధన కోసం శాంతియుతంగా సమ్మె చేస్తుంటే అధికారులు బలవంతంగా తాళాలు పగలు గొట్టడడం సరికాదన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ అంగన్వాడీ టీచర్లకు, ఆయాలపై వేదింపులు చేస్తే ఉరికోబోమన్నారు. వారి న్యాయమైన హక్కుల సాధనకు పూర్తి మద్దతూ తెలుపుతునట్లు తెలిపారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిల్లంచర్ల అభి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పెదమామ్ భరత్ ,జొన్నలగడ్డ కార్తీక్, గోపి, గోవర్ధన్, సత్యనారాయణ కుమారి, జయమ్మ లు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భవ ప్రారంభోత్సవం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఆయుష్మాన్ భవ కార్యక్రమ పోర్టల్‌ను వర్చువల్ విధానంలో బుధవారం మధ్యాహ్నం 12గంటలకు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారభించారు. ఈ కార్యక్రమంలో భాగాంగా సెప్టంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తారీకు వరకు వివిధ రకాల ఆరోగ్యమేళాలను, రక్తదాన శిబిరాలు, గ్రామస్థాయి లో అందరిని సమావేశపరిచి న్యూట్రిషన్ కమిటీల ఆధ్వర్యంలో గ్రామంలో ఆరోగ్య పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం పోర్టల్ ప్రారంభ కార్యక్రమంకు జిల్లా కలెక్టరేట్ ఉదయాదిత్యభవన్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులు అయిన జిల్లా వైద్య , ఆరోగ్యశాఖాధికారి డా. ఏ. కొండల్ రావు, డిసిహెచ్ఎస్ డా మాతృ, జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజకుమారి,జిల్లా క్షయనివారణ అధికారి, డా. కె. కళ్యాణ్ చక్రవర్తి, డిప్యూటి డిఎంహెచ్ఓ డా. ఎల్. వేణుగోపాల్ రెడ్డి, ప్రోగాం అఫీసర్లు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ వైద్యుడి నిర్లక్ష్యంతో మహిళ మృతి

ఆస్పత్రి ముందు బంధువుల ఆందోళన

నవతెలంగాణ-మిర్యాలగూడ



వైద్యుడి నిర్లక్ష్యానికి ఓ మహిళ బలైంది.నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యుడి నిర్లక్ష్యంతో మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. దీంతో ఆగ్రహంతో మృతురాలి బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం..త్రిపురారం మండలం రేగులగడ్డ గ్రామానికి చెందిన మాతంగి రాధా (38) అనారోగ్య సమస్యతో 3 రోజుల క్రితం మిర్యాలగూడ పట్టణంలోని అరవింద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చేరారని.నాటినుండి వైద్యం అందిస్తున్నామన్న పేరుతో సిబ్బందితో అరకొర వైద్యం చేసి తీరా పరిస్థితి విషమించడంతో బుధవారం హైదరాబాద్ తీసుకుపొమ్మంటూ సూచించారని తెలిపారు. తాము హైదరాబాద్ తరలించేందుకు సిద్ధమవుతుండగా ఆమె మృతి చెందినట్లు బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే ఆస్పత్రిలో సరిగ్గా 16 రోజుల క్రితమే సదరు మహిళ అనారోగ్యంతో చేరగా గర్భసంచి తొలగిసస్తు వైద్యులు ఆపరేషన్ చేశారని నాటి నుండే ఆమె ఆరోగ్యం క్షీణిస్తూ వస్తుందని బంధువులు ఆరోపిస్తున్నారు. ఆర్ఎంపీ డాక్టర్ తో తమను మభ్యపెట్టి హుటా హుటిన మృతదేహాన్ని గ్రామానికి తీసుకువెళ్లాలంటూ హడావుడిగా పంపించేసారంటూ తెలిపారు. దీంతో గ్రామం నుండి భారీగా బంధువులు చేరుకొని ఆస్పత్రి ఎదుట మృతదేహంతో ఆందోళన చేపట్టారు. భర్తను కోల్పోయి, ఇద్దరు పిల్లలతో భారంగా జీవితం వెల్లదీస్తున్న రాధను వైద్యులు నిర్లక్ష్యం చేసి చంపేశారని బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుసుకున్న వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్, ఎస్ఐ శ్రీనునాయక్ లు తమ సిబ్బందితో ఆస్పత్రి వద్దకు చేరుకొని ఆందోళన కారులతో మాట్లాడుతూ వైద్య సేవలను అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్లపై చర్యలు తీసుకొని,మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

మునుగోడుకు రెండు స్వచ్ఛభారత్ అవార్డులు

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండలంలోని మునుగోడు, జక్కల వారి గూడెం గ్రామ పంచాయతీలకు జిల్లా ఉత్తమ స్వచ్ఛ భారత్ సంరక్షణ అవార్డులకు ఎంపిక కావడంతో బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కర్ణను, జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి నలగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి చేతుల మీదుగా మునుగోడు గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకన్న , కార్యదర్శి మురళీమోహన్ జక్కల వారి గూడెం సర్పంచ్ జక్కల శ్రీను, గ్రామ కార్యదర్శి శ్వేత లకు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ , జడ్పిటిసి నార బోయిన స్వరూప రాణి మండల అభివృద్ధి అధికారి భాస్కర్ గౌడ్ , ఎంపీఓ సుమలత సమక్షంలో స్వచ్ఛ భారత్స సర్వేక్షన్ గ్రామీణ ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న జక్కల వారి గూడెం సర్పంచ్ జక్కల శ్రీను మాట్లాడారు.

వరకట్న వేధింపులకు పాల్పడిన ఐదుగురికి జైలుశిక్ష

నవతెలంగాణ-మిర్యాలగూడ

వరకట్న వేధింపులకు గురచేస్తున్నారన్న ఆరోపణలు రుజువు కావడంతో ఐదుగురికి జైలు శిక్ష, జర్మాన విధిస్తూ స్థానిక ఒకటో అదనపు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బిఎస్ఎన్ సుమబాల బుధవారం తీర్పునిచ్చారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన బెల్లంకొండ నవనీత తనను వరకట్నం కోసం వేధిస్తున్న భర్త బెల్లంకొండ కిరణ్ కుమార్ , సెక్షన్ 498ఎ 7కింద నెలలు జైలు, రూ3,000 జరిమానా, డిపి యాక్ట్ కింద 5 నెలల జైలు, రూ.1,000లు జరిమానా, వీరారఘవులకు రూ.5,000 జరిమానా, కనకదుర్గకు 2 నెలల జైలు, వెయ్యి రూపాయల జరిమానా, ఒక నెల జైలు, వెయ్యి రూపాయల జరిమానా, వెంకట కృష్ణ కుమార్ కు 3నెలల జైలు, రూ.2,000 జరిమానా, ప్రమీలదేవికి ఒక నెల జైలు, వెయ్యి రూపాయల జరిమానా, ఒక నెల జైలు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. నవనీత ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ రామాంజనేయులు కాసే దర్యాప్తు చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ప్రోసికుషన్ తరపున ఎపిపీ సుధాకర్ వాదించారు. కోర్టు పిసి పెద్దిరజు సహకరించారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలంలోని వాటర్ ట్యాంక్ తండా సమీపంలోని సాగర్ ఎడమ కాలువ బ్రిడ్జి కింద బుధవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు రైల్వే ఫోర్స్ ఏఎస్ఐ బండి అనిల్ కుమార్ తెలిపారు. మృతురాలి వయసు సుమారు 20నుండి 25 సంవత్సరాలు ఉంటాయని, పసుపుపచ్చ చుడిదార్‌పైన బ్లూ కలర్ స్కర్ట్ ధరించి ఉందని తెలిపారు. హత్య, ప్రమాదమా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నల్లగొండ జనరల్ ఆస్పత్రిలో భద్రపరిచామని ఆచూకీ తెలిపారు. నల్లగొండ రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

వృద్ధురాలి మెడలో గొలుసు లాక్కెళ్లిన దుండగులు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో బుధవారం ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్ పై వచ్చి కాకునూరి ముత్యాలమ్మ అనే 72ఏళ్ల వృద్ధురాలి మెడలో నుండి 3తులాల బంగారు గొలుసు లాక్కొని ఫరారయ్యారని డీఎస్పీ పి.వెంకటగిరి తెలిపారు. దొంగతనం విషయాన్ని ఆమె తన కొడుకుకు ఆలస్యంగా తెలపగా పోలీసులకు సమాచారం ఇచ్చారు. డి.ఎస్.పి గ్రామానికి చేరుకొని బాధితురాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి వెంటనే తాను, రూరల్ ఎస్ఐ డి.నర్సింహులు దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టామని, అందుబాటులో ఉన్న సీసీకెమెరాల ఫుటేజ్ పరిశీలిస్తున్నామని తెలిపారు.